

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 9, నవంబర్ 2023 | 16 పేజీలు


## కేసిఆర్ భరోసాతో
# యువతలో పెరిగిన ఆత్మస్థైర్యం

**ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**



2 లో..

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

కేసిఆర్ భరోసాతో యువతలో ఆత్మస్థైర్యం పెరిగిందని బిఆర్ఎస్ ప్రభుత్వం యువతకు మార్గనిర్ధేశం చేస్తూ వారికి అండగా నిలస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బుదవారం ఇన్నాళ్లు కాంగ్రెస్, బిజెపి పార్టీ యువతను తమ స్వార్థ రాజకీయాలను



## బీసీని సీఎం చేసే....
# దమ్ము ఉందా?

2 పేజీలో...

- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బిఆర్ఎస్‌కు వేసినట్లే
- బీసీ సీఎంను ప్రకటించిన ఘనత బీజేపీకి దక్కుతుంది
- విజయ సంకల్ప సభలో ఈటెల రాజేందర్

*భూపాలపల్లి, ప్రభాతవార్త*

దేశ చరిత్రలో బీసీలను సీఎం చేసిన చరిత్ర ఏ పార్టీకి లేదని, బీసీని సీఎం చేసే దమ్ము బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఉందా అని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కన్వీనర్, హుజురాబాద్ ఎంఎల్ఏ ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం భూపాలపల్లి పట్టణంలో విజయ సంకల్ప సభ నిర్వహించగా హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో 75 ఏళ్ల చరిత్రలో ఓబీసీకి చెందిన నరేంద్రమోడిని ప్రధానమంత్రిని చేసిన ఘనత బీజేపీ దక్కుతుందని అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన బీసీ గర్జన సభకు హాజరైన నరేంద్రమోడి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ సీఎంను చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. దేశంలో గతంలో పాలించిన పాలక ప్రభుత్వాలు బీసీల ఓట్లను దండుకొని ఏ ఒక్క బీసీకి సీఎం

## వలస పక్షులకు....
# ఓటేయొద్దు

16 పేజీలో...

**రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్**



*మరిపెడ, నవంబర్8, ప్రభాతవార్త*

ఓట్ల కోసం వచ్చిపోయే వలస పక్షులాంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జాటోతు రామచంద్రునాయక్‌కు ఓటేయ్యొద్దని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలో రెడ్యానాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంపి మాలోతు కవిత, రాష్ట్ర బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, రామసహాయం రంగారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి గత పాలకులు వివక్ష చూపుతూ పరిపాలన కొనసాగించారన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో బీడు భూములుగా ఉన్న డోర్నకల్ నియోజకవర్గం కాళేశ్వరం జలాలతో సస్యశ్యామలంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. స్థానికంగా ఉండి ప్రజలకు సేవ చేసే నాయకునికే ఓట్లు వేయాలని వలసపక్షులకు ఓట్లు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం

## రాబోయేది కాంగ్రెస్
# ప్రభుత్వమే



9లో..

- వర్ధన్నపేటలో కాంగ్రెస్ జననీరాజనం
- రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పణ
- వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు

*ఐనవోలు,ప్రభాతవార్త*

ప్రజలకు సేవ చేయడానికే స్వచ్ఛం దంగా రాజీయాల్లోకి అడుగు పెట్టాను తప్ప స్వలా భలకు కాదని వర్ధన్నపేట నియోజక వర్గ ప్రజలు, కార్య కర్తలు గ్రహించి మీరు గెలవండి



2 లో..

## ప్రలోబాలకు తలొగ్గి ప్రశించే హక్కును
# కొల్పోవద్దు

**ఓటు హక్కు వినియోగంపై యువత శ్రద్ధ వహించాలి**
**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక**

*నెల్లికుదురు, నవంబర్ 8, ప్రభాతవార్త*

ఓటు హక్కు వినియోగించుకోవడం సామాజిక బాద్యతని, తాత్కాలిక తాయిలాలు, ప్రలోబాలకు తలొగ్గి ప్రశించే హక్కును కొల్పోవద్దని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక యువతకు ఓటు హక్కు వినియోగంపై దిశా

## సి-విజిల్ యాప్‌పై రాజకీయ పార్టీలు
# అవగాహన కల్పించాలి



16లో..

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సి-విజిల్ యాప్‌పై రాజకీయ పార్టీలు గ్రామస్థాయి వరకు అందరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో శాసనసభ ఎన్నికలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. సి-విజిల్ యాప్ ద్వారా తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు

# బీసీని సీఎం చేసే దమ్ము ఉందా ?

మొదటి పేజి తరువాయి :

పదవిని, పీఎం పదవిని ఇవ్వలేదని అన్నారు. ఆయా పార్టీలు బీసీలను అణగదొక్కే ప్రయత్నాలు చేసారే తప్ప వారికి అధికారం మాత్రం కట్టబెట్టలేదని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు అధికారంలో కొనసాగిన కాంగ్రెస్, టీడీపీ, బిఆర్ఎస్ పార్టీలు సైతం ధనిక వర్గాలకు చెందిన వారిని సీఎంను చేసారే తప్ప బీసీలను విస్మరించారని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి బీసీలకు సీఎం పదవిని ఇస్తామని ప్రకటించటంతో తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, ఈ ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి వచ్చే విధంగా ఓటు వేసి గెలిపించాలని నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలో గండ్ర వెంకటరమణారెడ్డికి ఓటు వేసి గెలిపిస్తే కేసిఆర్‌కు ఓటు వేసినట్లే అని, రైతు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించని సీఎంకు మరో మారు ఓటు వేసి మోసపోదామా అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు మరో మారు ఓటు వేసి గెలిపిస్తే మళ్లి వాళ్లు బిఆర్ఎస్‌లో చేరుతారని, అటువంటి వారికి ఓటు వేసి గెలిపించటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పేపర్ లీకేజీలు, ఉద్యోగ నియామకాల లీకేజీల బిఆర్ఎస్ ప్రభుత్వంను తెలంగాణ రాష్ట్రంలో ఇంటికి పంపాలని ఓటర్లను ఈటెల రాజేందర్ కోరారు. అనంతరం బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడుతూ నాకు భూపాలపల్లి ప్రాంతంలో ఎటువంటి ఇసుక, బొగ్గు, బుడిద, రియల్ ఎస్టేట్ దందాలు లేవని, నేను కేవలం ప్రజల సంక్షేమం కోసం మాత్రమే ప్రజల మద్యల ఉండి ప్రజా సేవ చేస్తున్నానని,



ఆడబిడ్డను ఆదరించి గెలిపించాలని కోరారు. సింగరేని కార్మికుల కుటుంబాలు తన వెంట నడిచి నన్ను గెలిపించటం కోసం చూస్తున్నాయని, బీజేపీ గెలుపుతో సింగరేణి కార్మికుల కష్టాలు తీరుతాయని అన్నారు. బీజేపీ గెలుస్తుందనే ఊహాగానాలతో బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలు తలలు పట్టు కుంటున్నారని అన్నారు. భూపా లపల్లి ప్రాంతంలోని ఖనిజ సంపదను కాపాడటంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధి జరగాలంటే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని చందుపట్ల కీర్తిరెడ్డి కోరారు. అంతకు ముందు పట్టణంలోని హెచ్‌పి పెట్రోల్ పంపు నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చిన బీజేపి అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి రెండవ సెట్ నామినేషన్‌ను రిటర్నింగ్ ఆఫీసర్ రమాదేవికి అందజేశారు. ఆమే వెంట రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి, వెన్నంపల్లి పాపయ్య, జిల్లా అద్యక్షుడు కన్నం యుగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నియోజక వర్గం నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తల ర్యాలీతో వచ్చిన ఈటెల రాజేందర్, చందుపట్ల కీర్తిరెడ్డి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం విజయ సంకల్ప యాత్ర సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అద్యక్షులు కన్నం యుగదీశ్వర్, అర్బన్, రూరల్ అద్యక్షులు సామల మదుసూదన్‌రెడ్డి, ఇచ్చంతల విష్ణు, రాష్ట్ర నాయకులు నరహరి వేణు గోపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, బుర్ర రాజమౌళిగౌడ్, వెన్నంపల్లి పాపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, ఏడునూతుల నిషిధర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అద్యక్షుడు దొంగల రాజేందర్, బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ ఉపాద్యక్షుడు అప్పాని శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అద్యక్షురాలు వేశాల సత్యవతి, నాయకులు బట్టు రవి, జన్నె మొగిలి, చదువు రాంచంద్రారెడ్డి, మోరే రవీందర్‌రెడ్డి, దేశెట్టి గోపాల్, దాసరి తిరుపతిరెడ్డి, చెవ్వ శేషగిరి, విద్యాసాగర్, బుర్ర వెంకటేష్‌గౌడ్, ఉనుకొండ రామక్రిష్ణ, మందల రఘునాథరెడ్డి, దొంగల కుమార్, తుమ్మేటి రాంరెడ్డి, జోడు కృష్ణ, కోరే సుధాకర్, గోగుల శ్రీనివాస్, రవినాయక్, శ్రీనివాస్, నారాయణ, మామిడి పవన్, ఊరేటి మునేందర్‌రెడ్డి, చీర్ల అశోక్‌రెడ్డి, పడగంటి పురుషోత్తం, భూక్య భాగ్య, బూర పద్మ, రేగూరి సురేష్, బోరం రాజయ్య, వీరబాబు, నాంపల్లి కుమార్, ఓరుగంటి భగవాన్, లింగంపల్లి ప్రసాద్‌రావు, పోసాని తిరుపతిరావు, కాంతాల సర్వోత్తమరెడ్డి, మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, శివనాత్రి వేణు, నాంపల్లి కుమార్, నియోజక వర్గంకు చెందిన పార్టీ నాయకులు అనుబంద సంఘాలైన బీజేవైఎం, యవమోర్చా, మహిళా మోర్చా, బీఎంఎస్‌కు చెందిన కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

# ప్రలోబాలకు తలొగ్గి ప్రశించే హక్కును కోల్పోవద్దు

మొదటి పేజి తరువాయి :

యువతకు అవగాహాణ కార్యక్రమ ర్యాలీని ఏర్పాటు ఎంపిడిఓ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు కొనసాగిన ర్యాలీలో యువత అధిక సంఖ్యలో పాల్గొనగా, ఈ ర్యాలీని ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక జెండా ఊపి ప్రారంభించారు. అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది ర్యాలీని ఉద్దేశించి ఓటర్ చైతన్యంపై నినాదాలు చేస్తూ, ప్లకార్డులను పట్టుకుని ర్యాలీని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమా వేశంలో కలెక్టర్ శశాంక మాట్లాడుతూ ఓటరు సామా జిక హితం కావాలని, సామాజిక బాద్యతగా ఓటు హక్కును వినియో గించుకోవా లన్నారు. తాత్కాలిక తాయి లాలకు, ప్రలోబాలకు లొంగి పోవద్దని, తద్వార ఐదు సంవత్సరాలు సామాజిక అవసరాల కోసం నేతలకు ప్రశ్నించే హక్కును కోల్పోతారన్నారు. నవంబర్ 30వ తేదిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ నిర్వహిస్తు న్నందున ప్రతి ఒక్కరు



బాద్యతగా తమతమ ఓటు హక్కును వినియో గించు కోవాలని తెలిపారు. మండలంలో 33 ప్రదేశాల్లో 44 పోలింగ్ కేంద్రాల ద్వార ఓటును వేయ దానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. 80 సంవత్స రాలు దాటిన వయో వృద్దులకు, నడవలేని దివ్యాంగులకు 12 డిఫారం ద్వార ఇంటి నుండే ఓటు హక్కు వేసుకునే విధంగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. యువత ఓటు హక్కుపై శ్రద్ద చూపి, వినియో గించుకోవాలని సూచిస్తూ, ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, జిల్లా గ్రామీణ అభివృద్ది సంస్థ అధికారి సన్యాసయ్య, విద్యాశాఖ అధికారి రామరావు, ఇంటర్ విద్య అధికారి సత్య నారాయణ, తమశీల్దార్ కోడిచింతల రాజు, ఎంపిడిఓ శేషాద్రీ, పిఎచ్‌సి డాక్టర్ వంశీక్రిష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కస్తూర్బా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఇల్లందుల సుమలత, వివిద పాఠశాల, కళాశాలల విద్యార్ది యువతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాలను పక్కగా నమోదు చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాలను పక్కాగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య పేర్కొన్నారు. బుద వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎన్నికల జిల్లా నోడల్ అధికారులు, జిల్లాలోని నర్సంపేట, వర్దన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల సహాయ వ్యయ పరిశీలకులతో ఎన్నికల వ్యయాల నమోదు ఓటర్ల నమోదు శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు చేసే ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించి వాటిని ఎన్నికల సంఘానికి కచ్చితంగా రోజు వారీ నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయి నుంచి వచ్చే ఫిర్యాదులు, సమాచారం తీసుకుంటూ పకడ్బందీగా విధులు నిర్వహించాలని, అన్నారు. ముఖ్యంగా ఆయ నియోజక వర్గాల్లోని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు శాతం తక్కువగా నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ద దహించి నమోదు శాతం పెంచెలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ సంజీవరెడ్డి, పుష్పలత, భాగ్యలక్ష్మి, రామిరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహ మూర్తి, డిపిఆర్‌వో ఆయూబ్‌అలీ, ఫీల్డ్ పబ్లిసిటి అధికారి శ్రీధర్, ఏఈవోలు బి.శ్రీనివాసరావు, మానస, నారాయణ రావు, పరిపాలన అధికారి శ్రీకాంత్, పర్యవేక్షకులు జరదీష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సువిధ యాప్‌ను అభ్యర్థులు
# సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

గతంలో ఎన్నికల ప్రచారానికి సమావేశం నిర్వహించా లంటే కాగింతపై రాసి కార్యా లయాల చుట్టూ తిరిగితే అధి కారుల అనుమతులు ఇచ్చేవారు. సమయం వృధా అయ్యేది. ప్రస్తుతం ఎన్నికల సంఘం సువిధ యాప్‌ను తీసుకొచ్చింది. అది కారుల వద్దకు వెళ్లాల్సిన పని లేదు. యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే అనుమతులు జారీ చేస్తారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. నామినేషన్ వేయగానే అభ్యర్థులు సభలు, సమావేశాలపై దృష్టి సారిస్తారు. ర్యాలీలతో హోరెత్తిస్తారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం ప్రచార పర్వంలో నిబంధనలు విధించింది. అభ్యర్థులు ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించా లన్నా ముందస్తు అనుమతులు పొందాల్సి ఉంటుంది. దీనికోసం సువిధ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

**-ఇలా దరఖాస్తు చేయాలి..**

చరవాణీలో గూగూల్ ప్లేస్టోర్ నుంచి సువిధ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. సమావేశం నిర్వహించే వివరాలతో పాటు ఏవిధమైన అనుమతులు కావాలో యాప్‌లో నమోదు చేసుకోవాలి. మీసేవాలో చలానా చెల్లించాలి. చలానా రసీదు, సువిధలో నమోదు చేసిన వివరాలు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందజేయాలి. దరఖాస్తు ఎన్నికల అధికారికి చేరిన 48గంటల్లోగా ఎలాంటి జాప్యం చేయకుండా అనుమతులు జారీ చేస్తారు. ఏదైనా కారణంతో అనుమతుల్లో జాప్యం జరిగితే సంబంధిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చు.

**-వీటికి అవసరం..**

ప్రచారంలో వినియోగించే కార్లు, ద్విచక్ర వాహనాలు, ఇంటింటి ప్రచారానికి, ప్రజలతో కలిసి ర్యాలీలు నిర్వహించేందుకు సభల నిర్వహణ, సమావేశాలు ఏర్పాటు చేయడానికి, తాత్కాలిక ఎన్నికల కార్యాలయాలం ఏర్పాటు చేయడానికి, లౌడ్ స్పీకర్లు, జెండాలు, గోడపత్రికలు, కరపత్రాల, వీడియో ఆడియోల వినియోగం తదితర వాటికోసం ఐడిఓసిజి 13లోని ఎంసిఎంసి ద్వారా అనుమతులు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రకటనలో తెలిపారు.

## కేసిఆర్ భరోసాతో
# యువతలో పెరిగిన ఆత్మస్థైర్యం

మొదటి పేజి తరువాయి :

వాడుకున్నారు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ బిజెపి నాయకులు గులాభి కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి పవన్ తన అనుచరులు దాదాపు 250 మంది బిజెవైఎం కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ నాయకులు కొడకొండ్ల సన్నీ తన అనుచరులు దాదాపు 100 మందితో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అభివృద్ధి వైపు మొగ్గు చూపుతున్న ప్రతిపక్ష నాయకులు, కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటూ బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న నేపథ్యంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బిజెపి పార్టీ రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే సీఎం కేసిఆర్ శ్రీరామ రక్ష. నేడు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న యువత గులాభి సైనికులుగా బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధిని ప్రతి గడపకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, వలస సంతోష్, మెఘనాథ్, రాహుల్, గొడిశాల విష్ణు, ఠాకూర్ రోహిత్‌సింగ్, బిజెపి కాంగ్రెస్ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున యువత చేరారు.



# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసిఆర్



**- కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనులే ఇప్పటికి గ్రామాల్లో కనిపిస్తున్నాయి**

**- రేవూరి ప్రకాష్‌రెడ్డి**

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** రాష్ట్రాన్ని కేసిఆర్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చి ప్రజాధనాన్ని కొల్లగొట్టారని పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రచారంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రతి ఊరిలో అభివృద్ధి జరుగుతుందని, నిధులు వస్తాయని కేసిఆర్ చెప్పిన మాటలు నమ్మి వందల మంది విద్యార్థులు చనిపోయారని, సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని ఏలుతున్నదని ఎవరో ఒకసారి మీరు ఆలోచించండి అన్నారు. ఎంతో మంది ఉద్యమం చేస్తే తాను ఒక్కడినే ఉద్యమం చేసిన అని చెప్పిన కేసిఆర్ తర్వాత తెలంగాణను బాగు చేస్తానని చెప్పి తెలంగాణ ప్రజల బతుకులన్నీ బుగ్గిపాలు చేశారని మండిపడ్డారు. 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ పాలన ఎట్లా ఉండే 2014 నుండి ఈ టిఆర్ఎస్ పాలన ఎలా ఉందో మీరు ఒకసారి ఆలోచించాలన్నారు. 2014 నుండి ఇప్పటి వరకు బంగారు తెలంగాణలో కేటిఆర్ మాటలు నమ్మి ఎన్ని కుటుంబాలు బాగుపడ్డాయని ప్రశ్నించారు. ఎంత మంది పేదవాళ్లకు డబుల్‌బెడ్‌రూమ్‌లు దళితబందు అలాగే దళితులను ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన ఒక మాట కూడా నెరవేర్చలేదని విమర్శలు గుప్పించారు. మరోఆసరి కేసిఆర్ ఎత్తులకు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెష్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, కర్ణాటక కాంగ్రెస్ అబ్జర్వర్ శ్రవణ్, కాంగ్రెస్ నాయకులు గన్నోజు శ్రీనివాస్, ఎంపిపి బీమగాని సౌజన్య, జిల్లా నాయకులు కొమురారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యఓఉరాలు తుమ్మనపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వివాహిత మృతి

**తరిగొప్పుల, నవంబరు 8 ప్రభాతవార్త :** వరకట్న వేధింపులు తాళలేక ఓ వివాహిత చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలానికి చెందిన దివిటి అనిత-రాజు దంపతుల కుమార్తె రేణుక(19) జనగామ జిల్లా తరిగొప్పుల మండల శివారు నర్సి ంగాపూర్‌కు చెందిన అమిరిశెట్టి పరమేశ్వరి-సత్తయ్య దంపతుల కుమారుడు రాకేష్ హైదరాబాద్‌లో క్యాటరింగ్ పనిచేస్తూ సోషల్‌మీడియా ద్వారా రేణుక, రాకేష్ ఇద్దరికి పరిచయం ఏర్పడి పెద్దల అంగీకరంతో గత జూన్‌లో వివాహం చేసుకున్నారని, కొంతకాలం వీరి సంసారం సాఫీగా సాగిందని, రాకేష్ ఇంటివద్ద పనిచేయకుండా మద్యానికి బానిసై కుటుంబ పోషణ మరిచాడని, దీంతో పని ఎందుకు చేయడంలేదని భార్య రేణుక రాకేష్‌ను నిలదీయడంతో గొడవ జరిగిందన్నారు. పెళ్లిసమయంలో కట్నం తీసుకరాలేదని, కట్నం తెస్తే పనిచస్తానని వేధింపులకుగురి చేయగా మనస్థాపం చెందిన రేణుక గతనెల అక్టోబరు 30న గడ్డిమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు జనగామ, వరంగల్ ఆస్పత్రులలో చికిత్స అనంతరం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ రేణుక బుధవారం మృతిచెందింది. వరకట్న వేధింపులతోనే రేణుక మృతిచెందిందని ఆమె తల్లి అనిత ఫిర్యాదు మేరకు అమిరిశెట్టి రాకేష్, అత్త పరమేశ్వరిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యం



**బచ్చన్నపేట, నవంబరు 8 ప్రభాతవార్త :** మండలంలోని కొద్వటూరుకు వెళ్లే దారిలో కెనాల్ కాలువలో ఓ గుర్తుతెలియని మృతదేహం అనుమానాస్పద స్థితిలో పడి ఉన్న విషయాన్ని బచ్చన్నపేట పోలీసులు గుర్తించారు. సుమారు 35 నుంచి 4 వనయ0ఏళ్ల వయసు కలిగి ఉన్న వ్యక్తిని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు చంపి కెనాల్ కాలువలో పడేసివెళ్లారు. మృతుడి కుడికాలుకు పోలియో వచ్చి ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని ఎవరూ గుర్తుపట్టనందున శవపంచనామ జరిపి పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఏసీపీ దేవేందర్‌రెడ్డి, నర్మెట సీఐ సాయిరమణ, బచ్చన్నపేట ఎస్ఐ సతీష్ తెలిపారు. కాగా, మృతుడు ఆలేరుకు చెందిన మైలారం ప్రకాష్(40)గా తెలిసింది. అతడిని ఎవరు హత్యచేసి అక్కడ వేశారనే విషయమై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సైలానిబాబాని దర్శించుకున్న బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి

**పరకాల, నవంబర్ 8, ప్రభాతవార్త** నియోజకవర్గంలోని దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామ శివారులోని సైలాని బాబాను బుధవారం ఉదయం పరకాల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సైలాని బాబా ఆశీస్సులతో, నియోజకవర్గ ప్రజల దీవెనలతో ఘన విజయం సాధించబోతున్నామని వారు తెలిపారు. ఏ ఇంటికి వెళ్లినా బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిన ఏదో ఒక పథకం గూర్చి తెలుపుతూ కేసీఆర్‌కు మద్దతు పలుకుతున్నారని అన్నారు. ప్రజల నుండి వస్తున్న స్పందనను చూస్తుంటే బిఆర్ఎస్ భారీ మెజార్టితో గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో హత్య రాజకీయాలు, గుండా రాజకీయాలు మొదలవుతాయనేది ఎంపీ ప్రభాకర్ పై జరిగిన హత్యాయత్నమే అందుకు నిదర్శనమన్నారు. అలాంటి వారు ప్రచారానికి వస్తే తరిమికొట్టాలన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాజకీయ హత్యలు, మత కల్లోలాలు లేకుండా తెలంగాణను ప్రశాంతంగా సుభిక్షంగా ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమం



లో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేస్తాం.. చల్లాను గెలిపించుకుంటాం

**-చల్లాకు మద్దతు తెలిపిన పరకాల ముదిరాజ్ సంఘం నాయకులు**

**-గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**పరకాల, నవంబర్ 8, ప్రభాతవార్త** పరకాల అభివృద్ధి ప్రధాత, రెవెన్యూ డివిజన్ సాధకుడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికే తమ పూర్తి మద్దతు తెలుపుతూ ఆయన గెలుపుకు కృషి చేస్తామని పరకాల ముదిరాజ్ సంఘం నాయకులు, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారుఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెబోయిన అశోక్, సోదా రామకృష్ణ, రేగూరి విజయపాల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నిప్పాని సత్యనారాయణ, బండి శ్రీధర్, దామ అనిల్, బండారి జైపాల్, గొడుగు నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ములుగులో కాంగ్రేస్ పార్టీకి ఎదురుదెబ్బ

**బీఆర్ఎస్‌లో చేరిన జిల్లా మహిళా అధ్యక్షురాలు**

**పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ పోచంపల్లి**



**మంగపేట నవంబర్08, ప్రభాతవార్త** ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కాంగ్రేస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మంగపేట మండలంలోని రాజుపేటకు చెందిన జిల్లా కాంగ్రేస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కోరం ధనలక్ష్మీ బుధవారం కాంగ్రేస్ పార్టీని వీడారు. ఆమెను ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఎప్పుడు ఎవరు ఏపార్టీలో చేరుతున్నారోతెలియని పరిస్థితి నెలకొంది. జిల్లాలోని ముఖ్య నాయకులు ఇతర పార్టీల్లో చేరుతున్నారు. ఇదే క్రమంలో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకురాలు జిల్లా మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మీని బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీనితో మంగపేట మండలంలో కాంగ్రేస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలినట్టు అయ్యింది ఆమె ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ధనలక్ష్మీ బీఆర్ ఎస్‌లో చేరారు. ఆమెకు శ్రీనివాసరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో టీఎస్ఆర్‌డీసీ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్, ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్రంలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

**చేసిన అభివృద్దే శంకర్‌నాయక్‌ను గెలిపిస్తుంది**

**రాజ్యసభ సభ్యులు రవిచంద్ర**



**కేసముద్రం, నవంబర్ 8, ప్రభాతవార్త** రాష్ట్రంలో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని, హ్యాట్రిక్ పక్కాగా సాధిస్తుందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కేసముద్రంలోని బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేదన్నారు. అన్నివార్గల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ పని చేస్తున్నారన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల కొరకు పని చేస్తున్న సిఎం కెసిఆర్‌ను ఈ సారి కూడా సిఎంను చేసుకోవాలన్నారు. లేకుంటే రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు. బిజెపి, కాంగ్రేస్ పార్టీలు కేవలం పొలిటికల్ టూరిస్టులు మాత్రమేనన్నారు. డిసెంబర్ 3 తర్వాత ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ తప్ప ఏ పార్టీ కనబడదని, దక్షిణ భారతదేశంలో 3వ సారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ రికార్డు నెలకొల్పడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేసారు. మానుకోట నియోజకవర్గంలో ఈ పదేళ్లలో జరిగిన అభివృద్దే శంకర్‌నాయక్‌ను మూడో సారి కూడా ఎమ్మెల్యేగా గెలిపిస్తుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తు న్నందున మానుకోటలో కూడా శంకర్‌నాయక్‌ను గెలిపించుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆయన గెలిస్తేనే నియోజకవర్గం మరింత అభివృద్దిని సాధిస్తుందన్నారు. మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలు మంజూరు చేసి పేద విద్యార్థులకు అండగా నిలిచారన్నారు. మరోమారు తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే మానుకోటను ఐటి హబ్‌గా మారుస్తానన్నారు.

**బిఆర్ఎస్‌లో చేరికలు..**

కేసముద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం సందర్భంగా ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి, ఇనుగుర్తి, చీన్యాతండా, వీరారెడ్డిపల్లి, సప్పడిగుట్టతండాల నుండి ఒక ఎంపిటిసి రమావత్ రంగమ్మస్వామితో పాటు 200 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు నాయకులు ప్రకటించారు. ఈమేరకు పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి రాజ్యసభ సభ్యులు రవిచంద్రచ, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లు పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిని బిఆర్ఎస్ కాపాడుకుంటుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్, మార్నేని వెంకన్న, గండు సావిత్రమ్మ, ఎఎంసి చైర్మన్ నీలం సుహాసినదుర్గేష్, మండలపార్టీ అధ్యక్షుడు నజీరహ్మద్, సర్పంచ్ దార్ల రాంమూర్తి, పిఎసిఎస్ చైర్మ దీకొండ వెంకన్న, బొబ్బిలి మహేందర్‌రెడ్డి, బేతమల్ల చంద్రయ్య, కమటం శ్రీను, గండు నాగన్న, గుండ్రపల్లి దేవేందర్, జాటోతు హరీష్, గుగులోతు వీరు, లాలు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై నాయకుల విస్తృత ప్రచారం

**-నర్సింగాపూర్‌లో ఇంటింటా తిరిగి అవగాహన కల్పించిన కాంగ్రెస్ శ్రేణులు**

**మహముత్తారం, నవంబర్ 8, ప్రభాతవార్త**

మహముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని అన్నారు. నర్సింగాపూర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలన్నీ అమలు చేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో పిసిసి సభ్యుడు బెల్లం కొండ కిష్టయ్య, జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారద-దుర్గయ్య, మాజీ జడ్పీటీసీ మడిపెల్లి సమ్మయ్య, ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు, మహిళా మండల అధ్యక్షురాలు జాడీ కీర్తి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జాడీ రాజయ్య, కొర్లకుంట మాజీ సర్పంచ్ రాంనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండగొర్ల అశోక్, రూబీన్ నాయక్, సింగారం సర్పంచ్ మొక్క రాజేశ్వరి-నరసయ్య, నర్సింగాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు ఖయ్యూం, ఉపసర్పంచ్ గుడికందుల రాజయ్య, వార్డు మెంబర్లు సంధి శ్రావణి-సుధాకర్ రెడ్డి, ఏన్నం సునీత-సురేష్, గాదె సరోసా-సమ్మయ్య, లావుడ్య రాజు, వాంకుడోత్ హనుమంత్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి చతర్‌సింగ్, గ్రామ ప్రచార కమిటీ కన్వీనర్ నీలం సంపత్, కో-కన్వీనర్ కండెల ప్రశాంత్, గ్రామ ఎస్టీసెల్ అధ్యక్షుడు గాదె దేవేందర్, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు పంకేన రాజయ్య, బీసీ సెల్ గ్రామ అధ్యక్షుడు గాదె మహేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖలీం బేగ్, నాయకులు పుల్లారెడ్డి, పసుల సారయ్య, నీలం రవి, చేనపురి రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఒడితలలో కుక్కలకు వింత వ్యాధి..!

**-చోద్యం చూస్తున్న వైద్యులు..పంచాయతీ అధికారులు...!!**

**-కుక్కలు కాటేస్తే అధోగతే..! -ఆందోళనలో గ్రామస్థులు**



**చిట్యాల, నవంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని ఒడితల గ్రామంలో పెంపుడు, ఊర కుక్కలకు వింత వ్యాధి సోకింది. దయనీయ పరిస్థితిలో క్కులు వీధుల గుండా సంచరిస్తూ పరిగెడుతుండడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న సుమారు 150కుక్కల వరకు వింత వ్యాధితో సంచరిస్తున్నాయి. అయితే వాటిని నివారించడం లేదా వ్యాధిని గుర్తించడంలో అటు పశు వైద్యాధికారులు, ఇటు పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది. అయితే నిత్యం జన సంచారంలో తిరుగుతున్న వింత వ్యాధి కుక్కలు పశువులను, పిల్లలను, వృద్దులను కాటేస్తే తీవ్ర ప్రమాదంగా పరిగణించాల్సి వస్తుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్త చేస్తున్నారు. అనుకోని సంఘటన నేపథ్యంలో కుక్కలు కాటు వేస్తే దాని ఆరోగ్య పరిస్థితిని బట్టి కాటుకు గురైన వ్యక్తి మానసిక స్థితి ఆధారపడి ఉంటుందన్నారు. ఈక్రమంలో ఇంత ప్రమాదకర వింత వ్యాధి భారిన పడి కుక్కలు గ్రామంలో సంచరిస్తుండగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పనీతీరు ఎలా ఉందో అద్దంపడుతుందని, గ్రామస్తులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. వీటి ప్రమాదం వల్ల గ్రామంలో సంచరిస్తున్న కోతులకు సైతం వ్యాధి సోకిందని గ్రామస్తులు తెలిపారు. వీటి భారి నుండి తమను రక్షించాలని, వ్యాధి ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈవిషయమై సంబంధిత అధికారులను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

# బిఎస్పీతోనే బహుజనులకు సముచిత న్యాయం..

**-బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి**

**మల్హర్‌రావు, నవంబర్ 8, ప్రభాతవార్త**

బిఎస్పీతోనే బహుజనులకు సముచిత న్యాయం చేకూరుతుందని బిఎస్పీ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి అన్నారు.



బుధవారం చల్ల నారాయణ రెడ్డి సమక్షంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు బొంతల రాజు, రాగం ఐలయ్య, పన్నాల ఐలయ్య, సంపత్ తదితరులు బిఎస్పీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట బిఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల పిఏసిఎస్ చైర్మన్‌గా చెప్యాల రామారావు

**మల్హర్‌రావు, నవంబర్ 8, ప్రభాతవార్త**




మండలకేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా చెప్యాల రామారావు బుధవారం పదవి బాధ్యతలను తిరిగి స్వీకరించారు. చైర్మన్ పదవిపై గత కొన్ని రోజులుగా నెలకొన్ని అయోమయ పరిస్థితి నేటితో తొలగిపోయింది. వివిధ ఆరోపణలతో పదవి నుండి తొలగించబడిన రామారావు హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ తీసుకు రావడంతో తిరిగి రామారావును చైర్మన్‌గా నియమిస్తూ జిల్లా సహకార అధికారి శైలజ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ సిఇఒ సంతోష్ ఉన్నారు.

## రాష్ట్రంలో అవినీతి పాలన, అసమర్థ పాలన నడుస్తోంది

**-మాజీ ఐపిఎస్ అధికారి ఆకునూరి మురళి**

**కాటారం, నవంబర్ 8, ప్రభాతవార్త**



ప్రత్యేక తెలంగాణ వస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అనుకున్నా మని, రాష్ట్రంలో అవినీతి పాలన, అసమర్థ పాలన నడుస్తోందని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. 10ఏళ్లలో లక్షల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. కానీ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి మాత్రం శూన్యమని అన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. కావున ఓటర్లు ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వారితో పాటు తదితరులు పాల్గొన్నారు.




## అవినీతి, అసమర్థ పాలనకు చరమగీంత పాడుదాం..

**-బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



**కాటారం, నవంబర్ 8, ప్రభాతవార్త**

అవినీతి, అసమర్థత పాలనకు చరమగీతం పాడుదామని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం కాటారం మండలంలోని బొప్పారం గ్రామంలో సునీల్ రెడ్డి సమక్షంలో సుమారు 200మంది గ్రామస్థులు బిజేపిలో చేరారు. అనంతరం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించాలని సునీల్ రెడ్డి అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పర్తిరెడ్డి హన్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, రేగులగూడెం సర్పంచ్ దోమ రాహుల్ రెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షుడు బొడ్డు శివ కుమార్, సీనియర్ నాయకులు ఉడుముల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ సేవలపై కళాజాత బృందంచే అవగాహన




**మహముత్తారం, నవంబర్ 8, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలోని యామన్‌పల్లి గ్రామ పంచాయతీలో భారతీయ రిజర్వ్ బ్యాంకుచే తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ సేవలు, ఉపయోగాలు, ఇన్సూరెన్స్‌లు, సైబర్‌క్రైమ్ గురించి కళా.ఆత బృందం చేత మ్యాజిక్ చేస్తూ వివరించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సంతోష్, కళాజాత బృందం విజయ్, చిరంజీవి, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు బాలకృష్ణ, రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట్, సిఏ తేజస్వీని పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**దుగ్గొండి, నవంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని నాచినపల్లి గ్రామంలో బతుకమ్మ చెరువు కట్టపై ఆయకట్టు రైతుల ఆధ్వర్యంలో నిర్మించిన మైసమ్మతల్లి ఆలయంలో మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల మమత రాజు, ఎంపిటిసి, నగరబోయిన మమత మోహన్, ఉపసర్పంచ్ జంగ రాజిరెడ్డి, నిర్మాణ కమిటీ అధ్యక్షులు నల్ల రాంరెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నూరు నర్సింహారెడ్డి, కోశాధికారి మట్ట మొండయ్య పాల్గొన్నారు.




# మతతత్వ బిజెపి, అవినీతి బిఆర్ఎస్‌ను ఓడించండి

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు

చాడ వెంకట్‌రెడ్డి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
రాష్ట్రంలో జరుగుతున్న శాసన సభ ఎన్నికలలో మతత్వ బిజెపి అవినీతికర బిఆర్ఎస్‌లను ఓడించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి కోరారు. బుధవారం హన్మకొండ సిపిఐ జిల్లా సమితి సమావేశం మండ సదాలక్ష్మి అధ్యక్షతన బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో మోదీ కారణ ంగా రాష్ట్రంలో కేసీఆర్ కారణంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. నేడు దేశంలో ప్రజా స్వామ్యం లౌకిక వాదానికి ముప్పు వాటిల్లిందని, ప్రజస్వామ్య పరిరక్షణకు లౌకిక శక్తులను ఈ రాష్ట్రంలో గెలిపించి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓడించేందుకు సిపిఐ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. లౌకిక పార్టీ అయిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుటకు కృషి చేయాలని కోరారు. మరోపక్క గుత్తపెట్టుబడుదారులకు, కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా కట్టబెట్టి ప్రైవేటువరం చేస్తూ వాటిని నిర్వీర్యం చేస్తూ దేశ సంపదలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టుతున్నారని మోడి పై ధ్వజమెత్తారు. సమాజ శ్రేయస్సు కోసం సిపిఐ కార్యకర్తలు రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఉన్న చదువులు, చదివిన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో వైఫలం చెందారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీలకు ప్రజలకు ఓటు అడిగే అర్హత లేదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కర్రెబిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్, వలీవుల్లా, ఖాద్రీ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు ఉట్కూరు రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, నేదునూరి రాజమౌళి, పల్లెరు వీరస్వామి, మోతె లింగారెడ్డి, కామర వెంకటరమణ, బాషబోయిన సంతోషన, కొట్టెపాక రవి, బట్టు మల్లయ్య, మాలోతు శంకర్, కంటె నర్సయ్య, రాసమల్ల దీన, మంచాల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌కు పర్సంటేజీలపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

ప్రభాతవార్త-సుబేదారి:



ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌కు పర్సంటేజీల మీద ఉన్న ఇంట్రస్ట్ అభివృద్ధిపై లేదని అభివృద్ధిపై నిలదీస్తే భమభ్రాంతులను చేసి కాంగ్రెస్ నాయకులపై దాడి చేయించారని ఎమ్మెల్యేగా గెలవగానే అభివృద్ధి ఏందో చూపిస్తామని 58వ డివిజన్ ప్రజా దీవెన యాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడుతూ అభివృద్ధి పనులలో అంతులేని అవినీతికి పాల్పడుతున్నారు. మీరు ఒకసారి ఆలోచించండి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటి వరకు బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న తేడా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉన్న గ్యాస్ ధర 400 ఉండే ఈ రోజు గ్యాస్ ధర మొన్నటి వరకు 12 వందలకు చేరుకుంది అన్నారు. అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కుతారు కాబట్టి ప్రజలు ,విద్యావంతులు, మేధావులు గమనించాలని అన్నారు. అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్, ఏఐసిసి ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ ఏ నాగరాజు, తాళ్లపల్లి మేరీ, తాళ్లపల్లి విజయ్, అనుకోటి పున్నం, డాక్టర్ పులి అనిల్ కుమార్, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, గుంటి స్వప్న, మహమ్మద్ ముస్తాక్ నేహాల్, తాళ్లపల్లి రవీందర్, ప్రసన్న కుమార్, సునీల్, ఇమ్మడి అనిల్, బొమ్మ బోస్, ఇల్లందుల నరేష్, తన్నూరు స్వామి, ఎన్ మోహన్ దాస్, జాషువా, స్వామి నాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పర్వతగిరిలో హెల్త్ క్యాంపు

పర్వతగిరి, నవంబర్ 8, ప్రభాతవార్త

నేడు పర్వతగిరి గ్రామపంచాయతీలో ఉదయం 7గంటలకు సీఎస్ఈ హెల్త్ కేర్ అండ్ వెల్‌నెస్ సర్వీస్ లేబర్ డిపార్టుమెంట్ వారి నేతృత్వంలో నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు అన్నారు. గ్రామపంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద 50 రకాలకు పైగా ఉచిత రక్త, మూత్ర, కంటి, వినికిడి, గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కావున లేబర్ కార్డు వున్న ప్రతి ఒక్కరు, లేబర్ కార్డ్స్, ఆధార్‌కార్డు, తీసుకొని మన గ్రామపంచాయతీ వద్దకు వచ్చి 50 రకాల పైగా ఉచిత పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లేబర్ కార్డు వెరిఫికేషన్ చేయబడును, ఫోన్ నెంబర్ కార్డుతో రిజిస్ట్రేషన్ చేయబడుతుందన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కుంకుమేశ్వర ఆలయంలో కార్తీక మాసోత్సవాలు

-14 నుంచి డిసెంబర్ 12 వరకు నిర్వహణ

-ఆలయ ఛైర్మన్ గందె వెంకటేశ్వర్లు



పరకాల, నవంబర్ 9, ప్రభాతవార్త

కార్తీక మాసోత్సవం పూజలకు శ్రీ భవానీ కుంకుమేశ్వర ఆలయం ముస్తాబవుతోంది. నూతన సిద్ధ శైవక్షేత్రంగా పేరొందిన కీసరగుట్ట శ్రీ భవానీ కుంకుమేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 14 నుండి డిసెంబర్ 12వ తేదీ వరకు కార్తీక మాసోత్సవం పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం వారు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆలయ ఆవరణలో కార్తీక మహోత్సవాల కరపత్రికలను ఆవిష్కరించారు. కార్తీక మాసంలో పరకాల పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. రోజుల పాటు నిర్వహించే ఈ పూజలు శివ భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చేస్తారు. భక్తులు సేద తీర్చుకునేందుకు ఆలయం వద్ద చలువ పందిర్లను ఏర్పాటు చేశామని ఆలయ ఛైర్మన్ వెంకటేశ్వర్లు తెలిపారు.

# అవినీతి రహిత పాలన కోసం బిజెపిని గెలిపించండి

ప్రభాతవార్త- బాలసముద్రం:
అవినీతి రహిత పాలనను పశ్చిమలో కొనసా గించడం కోసం కమలం గుర్తుకు ఓటు ఓసి గెలిపించాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి రావుపద్మ ఓటర్లను కోరారు. బుధవారం పదవ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి కమలం గుర్తుపై ఓటు వేసి ఈ సారి బిజెపికి పట్టం కట్టాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ నియో జకవర్గ ప్రజలు కచ్చితమైన మార్పును కోర కుంటున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసమే పని చేస్తుందని, ప్రజలను పటి ంచుకోకుండా కుటుంబం కోసమే ప్రభుత్వాన్ని,



అధికారాన్ని వడుకుందని ధ్వజమెత్తారు. 10 ఏళ్లలో లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజా ధనాన్ని కొల్లగొట్టారన్నారు. నిరుద్యోగుల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్లు వేసి కౌన్సిల్ చేసి వారి జీవితాలతో చలగాటం ఆడుకున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలను చిన్నచూపు చూసిందని ఆరోపించారు. ప్రాజెక్టుల్లో అవినీతి అన్ని రంగాల్లో కమీషన్ల కక్కుర్తితోనే నాణ్యతలేని పనులు చేశారని అన్నారు. అదేవిధంగా వరంగల్ నగర అభివృద్ధి కూడా బిజెపి సర్కార్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో తెలంగాణలో బిజెపి అధికంగా సీట్లుగెలుచుకొని ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యం అని విశ్వాసం వ్యక్తం చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.

## చెక్ పోస్టు తనిఖీ చేసిన సీపీ



రాయపర్తి, నవంబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని కిష్టాపురం క్రాస్‌రోడ్డులోని ఎన్నికల చెక్ పోస్టును వరంగల్ పోలీస్ అంబర్‌కిషోర్‌ఝా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు సిబ్బంది నిర్వహిస్తున్న తనిఖీ తీరు పోలీస్ కమీషనర్ పరిశీలించడంతో పాటు చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రత సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీ సమయాల్లో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అజాగ్రత్త పడాలని అన్నారు. తనిఖీ సమయంలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ భద్రత సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పోలీసుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఆరు నామినేషన్లు దాఖలు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ స్థానానికి బుధవారం ఆరు నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి ఎల్.రమేష్ తెలిపారు. అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థి గట్ల యుగేందర్ స్వతంత్ర అభ్యర్థులు గొల్లెన నరేందర్, సత్యప్రకాష్‌పూసల, బంక రాజు, గుర్రం శాంతమ్మ, సాయిని రవీందర్‌లు తమ నామినేషన్ పత్రాలను సమర్పించినట్లు రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

## 14నుంచి ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్‌పరీక్షలు

వేద్యుకేషన్ కేయూ, నవంబరు 8 ప్రభాతవార్త :
హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డిగ్రీ బీఏ,బీకాం, బీఎస్సీ 3వ 5వ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 14వ తేదీనుంచి నిర్వహించడం జరుగుతుందని ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఈనెల 9వ తేదీనుంచి నిర్వహించాల్సి ఉండగా వివిధ విద్యార్థి సంఘాల విజ్ఞప్తి మేరకు ఈనెల 14నుంచి నిర్వహించుటకు కళాశాలలోని అన్ని విభాగాలు, అధిపతులతో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు 9వ తేదీ నుంచి 14వ తేదీకి వాయిదా వేసిన విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 8 ప్రభాతవార్త :
ఈనెల 9నుంచి 12మధ్య కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీలో జరుగు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ (పురుషుల) జట్టును ఎంపికచేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో హన్మకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజీ నుంచి నునుగొప్పుల అజయ్‌కుమార్ హన్మకొండ కాకతీయ డిగ్రీ కాలేజీ నుంచి చింత శివాజీ, కొత్తెం యువరాజ్, మూదు పవన్, ఖమ్మం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కాలేజీ నుంచి కాకా గాంధీ, రమావత్ అనిల్‌కుమార్, అజ్మీర అఖిల్, భూక్య అజాద్, బొల్లికుంట వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నుంచి అంబాల రంజిత్‌కుమార్, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి గుగులోతు లఖపతి, టి.ఆకాశ, వరంగల్ ఎల్‌బి కాలేజీ నుంచి మూదు పవన్‌కళ్యాణ్ ఉన్నారని, వీరికి హన్మకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ పి.కిషన్ కోచ్‌గా వ్యవహరిస్తారని, ఖమ్మం విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.కోటయ్య మానేజర్‌గా వ్యవహరిస్తారని ఆచార్య శ్రీనివాసరావు వెల్లడించారు. వీరికి వైస్ ఛాన్సలర్ ఆచార్యతాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

# పట్టణంలో జోరుగా సాగిన పెద్ది ఎన్నికల ప్రచారం

**నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుదవారం పట్టణంలోని నాలుగు వార్డులలో జోరుగా ప్రచారాన్ని కొన సాగించారు. ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేసిన అనంతరం అక్కడి నుండి ర్యాలీగా బయల్దేరి కమలాపురం గ్రామంలోని ఒకటవ వార్డు, రెండవ వార్డులతో పాటు 13, 14వ వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కమలాపురంలో పెద్ది సుదర్శన్‌రెడ్డికి మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామ దేవత వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఒకసారి అవకాశం ఇచ్చారు అనుకున్నంత మేరా అభివృద్ధి చేశాను ఇంకా





ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉంది. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని మీ బిడ్డగా మరోసారి ఆదరించాలని కోరారు. ఆయనతో పాటు ఆ పార్టీ నాయకులు గుంటి కిషన్, నాగిశెట్టి ప్రతాప్, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, నల్లా మనోహర్‌రెడ్డి, బండి ప్రవీణ్, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, బండి రమేష్ తదితర వార్డులకు సంబందించిన నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

# దళితులను మోసం చేసిన ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

**- మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్**

**చెన్నారావుపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**

ప్రతి దళిత కుటుంబానికి పదిలక్షల యూనిట్ ఇస్తామని చెప్పి కండువా కప్పుకుంటేనే దళిత బందు ఇస్తామని బెదిరించి పార్టీలో తీసుకొని ఇవ్వకుండా మోసం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. మండల కేంద్రం నెంబర్ వన్ కాలనీలో గ్రామ అధ్యక్షులు నర్సయ్యగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారంటీ



పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఇందిరమ్మ నెంబర్ 1 కాలనికి భూములు ఇచ్చిందని ఇల్లు కట్టించి ఇచ్చిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ దగాకోరు కేసిఆర్ మాయమాటలు చెప్పి మోసం చేశాడని దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని రెండు సార్లు కుర్చీలో ఉండి దళితులకు చేసిందేమి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రం చేసిన కేసిఆర్‌ని రాష్ట్రం నుండి తరుమకపోతే పేద కుటుంబం బ్రతికే పరిస్థితి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను కాపీ కొట్టిన కేసీఆర్‌కి బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్‌ని వచ్చే ఎన్నికల్లో ఆదరించి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను గడప గడపకి వెళ్ళి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోక్సో చట్టంపై విద్యార్థినీలకు అవగాహన సదస్సు



**చెన్నారావుపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**

చెన్నారావుపేటలోని కేజీబీవీ పాఠశాలలో లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫోక్సో చట్టంపై బుదవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సులో లీడ్ ఫౌండేషన్ నిర్వాహకులు శోభా రవికుమార్, సీనియర్ ఉపాధ్యాయురాలు సృజన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాటా ్డుతూ చిన్నా బాలబాలికలను వివిధ రకాలైన లైంగిక వేదింపుల నుండి రక్షించడానికి ఏర్పటు చేసిప ఫోక్సో యాక్ట్ ఎంతో తోడ్పడుతుంద ్న్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ చట్టం అమలులోకి వచ్చి 10 ఏళ్ల అయినా ఇంకా సరైన అవగాహన లేకపోవడం ఎంతో బాదాకరమని అన్నారు. శారీరకంగా, మానసికంగా చిన్నారులు ఆనంద కరమైన బాల్యాన్ని పొందడం వారి హక్కు అన్నారు. లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదివేల మంది విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించేలా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఉపాధ్యాబృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి



**నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**

నవంబర్ 11న ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభకు మహాజన సోషలిస్టు పార్టీ మద్దతు దళితరత్న కళ్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ అన్నారు. స్థానిక అంబేద్కర్‌నగర్‌లో ఎంఆర్పీఎస్, ఎంఎస్‌పి, మహాజన మహిళ విభాగం కొండపల్లి లావణ్య, గుంపుల మాలతి లత కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఛలో హైదరాబాద్ విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని నర్సంపేట నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అగ్రకుల నిరుపేదలకు అణగారిన కులాల ప్రజలు విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన నారాయణ, జాంబ్, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నీయకులు గూడేటి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం బీఆర్ఎస్ నుండి విముక్తి చేద్దాం



**నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించి బీఆర్ఎస్ నుండి తెలంగాణను విముక్తి చేయాలని టిపిసిసి మెంబర్ పెండెం రామానంద్ అన్నారు. బుదవారం నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెండెం రామానంద్‌తో పాటు, నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, 24వ వార్డు క్లస్టర్, పట్టణ అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, 24వ వార్డు అధ్యక్షులు కోల చరణ్ పాల్గొన్నారు.్డిని అధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రజలందరు జరగబోయే శాసన సభ ఎన్నికలలో చేతి గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## తల్లి ఆశీస్సులు తీసుకొని నామినేషన్ వేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డి

**నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి తన తల్లి అమృతమ్మ ఆశీస్సులు తీసుకొని బుదవారం నామి నేషన్ వేశారు. మొదట తన తల్లి అమృతమ్మకు పాదాభివందనం చేసి అక్కడి నుండి గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మినర్సింహస్వామి దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుండి నేరుగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి రెండు సెట్ల నామినేషన్‌ను అందజేశారు.

## చేరికలతో కారు పార్టీలో కలకలం సృష్టిస్తున్న దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ బిజెపి నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేసి నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సుంకరబోయిన ఐలయ్య, బాదావత్ మాన్సింగ్, అజ్మీరా వెంకన్న, మాలోతు శ్రీనివాస్, బాదావత్ నరసింహ అజ్మీర వెంకన్న, అజ్మీర సుమన్, అజ్మీర శ్రీనివాస్, మాలోతు సీతారాం, మాలోతు బాలు, మాజీ, సురేష్, బాదావత్ తిరుపతి, అజ్మీర మంగ్యా, భూక్య రవి, అజ్మీర సృజన్, అజ్మీర జగ్గయ్య, నంద్యా, భాగ్య బాబు, రాందాస్ సారిరాం, అజ్మీర టీలు, భూక్య సుమన్, శంకర్, హరిలాల్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పెండ్యాల హరిప్రసాద్, క్లస్టర్ ఇన్‌చార్జిలు ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల్, ఈదునూరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయండి

**దుగ్గొండి, నవంబర్ 8, ప్రభాతవార్త**

గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని భలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో బుదవారం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాషం పోషాలు, ఎంపిటిసి మోర్తాల రాజు, కుడుతాల రాజీరు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# ములుగు జిల్లా కేంద్రంలో 1000 మందితో పోచంపల్లి రోడ్ షో

**అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌కు ఓటేయండి**

**ములుగు అభివృద్ధిపై కేసిఆర్ ప్రత్యేక దృష్టి**

**పేద కుటుంబానికి చెందిన నాగజ్యోతిని ఆదరించండి**

**కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు**

**ఎమ్మెల్సీ, ములుగు ఎన్నికల ఇంచార్జీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**



**ములుగు, నవంబర్ 8, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి ఓటు వేయాలని ఎమ్మెల్సీ, ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ములుగు పట్టణంలో సుమారు 1000 మందితో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతి స్థూపం నుండి బస్టాండ్ మీదుగా బుధవారం రోడ్ షో నిర్వహించారు. కోయ కొమ్ము నృత్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య చేపట్టిన ప్రచారంతో జిల్లా కేంద్రం దద్దరిల్లింది. ఇంటింటికి తిరుగుతూ, బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్కరికి కేసిఆర్ ప్రభుత్వ పాలన గురించి, పథకాలు తెలియజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన, ఉద్యమ నేపథ్యం కలిగిన బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ములుగు ప్రాంతాన్ని ప్రత్యేకంగా గుర్తించి జిల్లాగా ఏర్పాటు చేసి పదేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. 2018 ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓటమి చెందినప్పటికీ 9 మండలాలతో కూడిన ములుగును జిల్లాగా ఏర్పాటు చేసి అన్ని జిల్లాలతో సమానంగా నిధులను, అధికారులను కేటాయిస్తూ అభివృద్ధి చేశారని అన్నారు. సీతక్కకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ములుగులో ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, మూడు మండలాల ఇంచార్జ్ సాంబారి సమ్మా రావు, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, పట్టణ అధ్య క్షులు చెన్న విజయ్, నాయకులు సకినాల శశి కాంత్, బిక్షపతి, పొదెం క్రిష్ణ ప్రసాద్, శ్రీనివాస్, నాజర్ ఖాన్, తైరెడ్డి మహేందర్ రెడ్డి, నగేష్, మేర్గు సంతోష్, రఘుపతి, పురుషోత్తం, మహేందర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క

కాంగ్రెస్ పార్టీ ములుగు అభ్యర్థి సీతక్క



**ములుగు, నవంబర్ 8, ప్రభాతవార్త :** ములుగు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క బుధ్ వారం నామినేషన్ వేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ తల్లిని దర్శించుకొని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో రిటర్నింగ్ అధికారి అంకిత్‌కు సీతక్క నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం గట్టమ్మ నుండి డిఎల్ఆర్ గార్డెన్ వరకు ర్యాలీగా బయలుదేవి వెళ్లారు. ములుగు పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద కార్యకర్తలను ఉద్దేశించి సీతక్క మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తనను ఓడించేందుకు కుట్ర చేస్తుందని, నేను గెలిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. తాను నిత్యం ములుగు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశానని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

సంక్షేమ పథకాలే బడే నాగజ్యోతిని గెలిపిస్తాయి

జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం



**ఏటూర్‌నాగారం, నవంబర్ 8, ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపిస్తాయని జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం అన్నారు. మండల కేంద్రంలోని నాల్గవ వార్డులో బుధవారం నిర్వహిం చిన ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దారని అన్నారు. బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా పార్టీ కార్య కర్తలు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు వావిలాల రాంబాబు, వార్డు మెంబర్ దేపాక మల్లమ్మ, శ్రీరాములు, రాంనర్స య్య, చంద్రయ్య, ముంజా రాజేందర్, వావిలాల కొమరయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరకాలలో మూడు నామినేషన్లు దాఖలు



**పరకాల, నవంబర్ 8, ప్రభాతవార్త** పరకాల నియోజకవర్గంలో ఐదవ రోజు బుదవారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర్య అభ్యర్థులుగా పెండ్యాల కుమార స్వామి, బానోతు అనిల్‌కుమార్, సింగేకరి యువరాజు, రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌కు నామినేషన్ పత్రాలు అందించారు. ఇప్పటి వరకు మొత్తం పది నామినేషన్లు దాఖలయ్యాయని శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 10 వరకు నామినేషన్లకు గడువు ఉంది.

## నామినేషన్ వేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క

**ములుగులో కాంగ్రెస్ భారీ ర్యాలీ**

**నా ఓటమికి బిఆర్ఎస్ పార్టీ కుట్ర**

**కాంగ్రెస్ పార్టీ ములుగు అభ్యర్థి సీతక్క**



**ములుగు, నవంబర్ 8, ప్రభాతవార్త :** ములుగు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క బుధవారం నామినేషన్ వేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ తల్లిని దర్శించుకొని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో రిటర్నింగ్ అధికారి అంకిత్‌కు సీతక్క నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం గట్టమ్మ నుండి డిఎల్ఆర్ గార్డెన్ వరకు ర్యాలీగా బయలుదేవి వెళ్లారు. ములుగు పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద కార్యకర్తలను ఉద్దేశించి సీతక్క మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తనను ఓడించేందుకు కుట్ర చేస్తుందని, నేను గెలిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. తాను నిత్యం ములుగు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశానని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బంజారాలకు న్యాయం చేసింది కేసీఆర్

**బంజారాల ఆత్మీయ సమ్మేళం**

**హాజరైన పోరిక, దేవ్‌సింగ్**



**మంగపేట నవంబర్08, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్ కాలనీ ఆవరణలో బంజారా ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. ముఖ్య అతిధిగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ పోరిక గోవింద్‌నాయక్ హాజరైనారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య దేవ్‌సింగ్, ఆజ్మీర ధరంసింగ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు క్లస్టర్ ఇంచార్జి వచ్చా శేషగిరిరావు హాజరయ్యారు. ఈసందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణా బంజారాలకు సీఎం కేసీఆర్ అండగా ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని వివరించి జరగబోయో మరి కొన్ని అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేశారు. ఇప్పుడు ఓట్ల కొసం కొంత మంది మోసగాళ్ళు మీగ్రామాల్లో, పల్లెల్లోకి వస్తున్నారని. వారికి ప్రజలే ఓట్ల రూపంలో బుద్ధి చెప్తారన్నారు. ఇతర పార్టీల నాయకులు మాయమాటలు చెప్తే ప్రజలు నమ్మే విధంగా లేరన్నారు. బంగారు తెలంగాణా సమగ్ర అభివృద్ధిలో బంజారా నాయకులు, మహిళలు పాల్పంచు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్‌టీయు డివిజన్ అధ్యక్షులు ఎస్‌కె ఖుర్బాన్ అలీ, కమలాపురం అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, శిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, గుగులోతు సంజీవులు, పోరిక కిషన్, జాటోతు గోపీ నాయక్, గుగులోతు సమ్మక్క, పోరిక శ్యాంలాల్ నాయక్, దొడ్ల తులసీ రాంనాయక్, మోహన్‌నాయక్, వసూరాంనాయక్, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలి

**మాజీ ఎంపీపీ ఆశాడపు దేవేందర్ ప్రజాపతి**



**వెంకటాపూర్, నవంబర్ 8, ప్రభాతవార్త** 56 శాతానికి పైగా ఉన్న బీసీలు ఈ దేశంలో ఓట్లు వేయడానికి మాత్రమే అన్నట్లుగా అగ్రకుల రాజకీయ నాయకులు కుట్రలు చేస్తున్నారని వెంకటాపూర్ మాజీ ఎంపీపీ ఆశాడపు దేవేందర్ ప్రజాపతి అన్నారు. బీసీ ల ఓట్లు వాడుకొని గద్దెనెక్కి మనకు రావాల్సిన అధికారాలను చేజిక్కించుకుని మనల్ని బానిసలుగా చూస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. అగ్రకుల ఆధిపత్యంలో బీసీ సంఘాలు ప్రెస్ మీట్లకే వరిమితమయ్యాయరని, ఇదంతా గమనిస్తున్న బీసీ మేధావులు గత కొంత కాలంగా ఁవాన్యంగా సమావేశమై ఒక ప్రణాళిక తయారు చేయడం జరిగిందని అన్నారు. ఓట్లు మావీ సీట్లు మీవా మేమంతా ఐక్యంగా లేకుండా కుట్రలు చేస్తూ మేమిచ్చిన అధికారంతో మమ్మల్నీ బానిసలుగా చేసి రాజ్యామేలుతున్నారని, ఇక మీ ఆటలు సాగనివ్వమని ఆయన పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ బిల్లు పెట్టించి అమలు చేయించి రాజ్యాధికారం చేపడతామని దేవేందర్ తెలిపారు. బీసీలంతా ఒక్కటై అగ్రకులాల ప్రభుత్వాలను నిలదీయాలని, ప్రజాస్వామ్యబద్ధంగా మనకు రావాల్సిన రిజర్వేషన్‌లపై మేధావులు చేసిన ప్రణాళికకు మద్ధతు తెలిపి రాజ్యాధికారం చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# విరామమెరుగక, ప్రచారంలో చకచక


**-జోరుగా పరకాల నియోజకవర్గంలో ఇరుపార్టీల ప్రచారం**

*(పరకాల-ప్రభాతవార్త)*

మల్లెపూవులాంటి తెల్లని దుస్తులు..ఇంటిలో ఉన్న,కారులో ఉన్న ఏసి వాతావరణం బయట తిరగని పరకాల నియోజకవర్గ అభ్యర్థులు పట్ట మని వారం రోజుల ప్రచారానికి అలసి పోయారు. ముఖాలు పీక్కుపోయి,గొంతు బొంగు రపోయి, అడుగడుగుకి గుక్కెడు నీళ్లు తాగుతూ వైద్యులు సూచించినట్లుగా సమయానుకూలంగా భోజనం చేస్తున్నారు. వీలున్న వృుడల్లా కొబ్బరి బోండాలు, మజ్జిగ తాగుతూ దేవుని వద్ద నుండి తెచ్చిన కుంకుమతో కళ్ళు మంటపుట్టిన మహిళలు పెడు తుంటే ఏ మాత్రం వద్దనడం లేదు.కార్యకర్తలు ఉత్సా హంతో పూలతో ముఖాలపై కొట్టిన తట్టు కుంటున్నారు.ఎన్నికల్లో పోలీసులు,ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, మెగా కెమెరాలు ఇలా ఒకటి కాదు,అబ్బబ్బ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నికల మరిలో దిగిన నాయకులు కష్టాలు అంతా ఇంత కాదు.పరకాల నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీ అభ్యర్థుల ప్రచారం.

**దూసుకెళ్తున్న చల్లా...**

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాక ముందే బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా విడుదల చేసింది.ఈ నేప థ్యంలో పరకాల అభ్యర్థిగా మరలా చల్లా ధర్మారెడ్డి ఎంపిక య్యారు. ఆయన తన నామి నేషన్ అనంతరం గ్రామాలలో ప్రచంర, సభలు నిర్వహి స్తున్నారు. ఇక్కడ నాయ కులకు దగ్గర య్యేందుకు తీవ్రంగా ప్రయత్ని స్తున్నారు. ఉద యం 6 గంటలకు మొదలు కుని 10 గంటల వరకు ప్రచారంలో చల్లా బిజి బిజీగా ఉంటూ ఆ తరువాత ప్రదాన నాయకులు మరుసటి రోజు ప్రచార వ్యూహాలు రచిస్తున్నారు.తరువాత తెల్లారేసరికి ఇంటికి వచ్చిన నాయకులతో చకచకా మాట్లాడి, మరల గ్రామాలలో ప్రచారానికి బయలు దేరుతు న్నారు. అలానే ఇటీవల పరకాల నియోజకవర్గంలో చల్లా కుటుంబ సభ్యులే కాక ఇతర వారిచే కూడా ప్రచారాలు నిర్వహించే పనిలో బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి బిజిబిజీగా గడుపుతున్నారు.



**గిరగిర చుట్టేస్తున్న రేవూరి..**

రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల నియోజకవర్గం కొత్త నియోజకవర్గం కాగా,అయినా ఏ మాత్రం వెను కడుగు లేకుండా ప్రచారంలో స్పీడం దుకున్నారు. ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించడం, ప్రతి కార్యకర్త సమస్యలు తెలుసు కుంటూ వారికి ప్రభుత్వం రాగానే న్యాయం చేస్తానని హామీ ఇస్తున్నారు.ఉదయం 6 గంటల నుండి కార్యకర్తలతో మాట్లాడుతూ 8 గంటలకు ఫోన్ కాన్ఫరెన్స్‌లో రోజుకు 150 మంది కార్యకర్తలతో నేరుగా మాట్లాడడం రోజువారి ఎంపిక చేసుకున్నారు.

**పగడాల కాళి ప్రసాద్ ప్రచారం..**

మరో పార్టీ అభ్యర్థి అయిన బిజెపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ రావు ప్రచారంలో ముందంజలో ఉంటున్నారు.ఎవరు లేని విధంగా ఈయన ప్రచారంలో గ్రామాలలో,పల్లెల్లో ప్రతి ఇంటికి తిరిగి బిజెపి ప్రభుత్వ అభివృద్ధిని వివరిస్తున్నాడు. అలానే ఉదయం మొదలుకొని అర్ధరాత్రి వరకు ప్రతి పల్లెలో బిజిబిజీగా ఉంటూ ప్రచారంలో నిమగ్న మవుతు న్నారు.అలానే వైద్యులు సిరంగి సంతోష్ కుమార్ కూడా ఈయనకు సహకరిస్తూ ఎంతో ఆప్యాయంగా మహిళలకు ప్రతి గడపకు తిరుగుతూ ఆడపడుచులకు పథకాలను వివరి స్తున్నారు. ఇలా పరకాల నియోజకవర్గంలో ముగ్గురు ప్రదాన అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహి స్తున్నారు. ఏది ఏమైనప్పటికీ పరకాల నియోజకవర్గ నాయకులకు సమయం తక్కువ ఉండడంతో ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు.

# కేసిఆర్ ఆశీర్వాదంతోనే అభివృద్ధి చేశాను

**- మరో అవకాశం ఇవ్వండి**

**- బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి**

*నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆదేశాల మేరకు ఉద్యమ సహచరునిగా ఉండి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వడంతో ఒకసారి నన్ను గెలిపించిన నా నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవాలనే లక్ష్యంతో కేసిఆర్ సహకారంతో రూపాయలు కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం నామినేషన్ వేసిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018లో ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవాలనే తపనతో ముఖ్యమంత్రి కేసిఆర్, కేటిఆర్ ఇతర మంత్రుల సహకారంతో వందల కోట్ల రూపా యలు మంజూరి చేయించి నియోజక వర్గాన్ని విద్య, వైద్య, సాగునీరు, త్రాగునీరు రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించానన్నారు. గెలిచిన అనతి కాలంలోనే రెండు సంవత్సరాలు కరోనా కష్టకాలం వస్తే ప్రజలందరు భయ భ్రాంతులతో ఉన్న తరుణంలో ప్రజలను కాపాడు కోవాలనే లక్ష్యంతో అధైర్యపడకుండా వారి వెన్నంటే ఉండి ఎన్నో సేవలు అందించానన్నారు. తనకు మూడు సార్లు కరోనా పాజిటీవ్ వచ్చిన ప్పటికి తోటి బాధితులను ఆదుకోవాలనే లక్ష్యంతో సొంత ఖర్చులతో, ఐసోలేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి అన్ని రకాలుగా ఆదు కున్నాన న్నారు. ఇక అభివృద్ధి విషయంలో ఏ మాత్రం రాజీపడకుండా తండాలకు సీసీ రోడ్లు, పలు గ్రామాలకు బీటీ రోడ్లు వేయించేందుకు కృషి చేశానన్నారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో గోదారి జలాలను పాఖాలకు రప్పించి రైతుల కళ్లు కడిగానన్నారు. విద్యాపరంగా చూస్తే సంక్షేమ హాస్టళ్ల తీసుకొచ్చానని వైద్య పరంగా చూస్తే 250 పడకల ఆసుపత్రి మెడికల్ కాలేజి మంజూరి టిహబ్ ఏర్పాటు పల్లె దావఖానలు మంజూరి చేయించా న్నన్నారు. త్రాగునీటి రంగాన్ని దృష్టిలో పెట్టుకొని చెక్‌డ్యాములు మంజూరి చేయించి నిర్మించానన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం ప్రత్యేక ప్రాజెక్టును తీసుకొచ్చి రైతులకు సబ్సిడీపై పరికరాలు అందించే ప్రక్రియను చేపట్టాన న్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్‌తో పాటు ఎంతో మంది ఆడ పడుచుల జీవితాలలో వెలుగులు నింపానన్నారు. ఇకపోతే ప్రకృతి వైపరిత్యాల వల్ల రైతులు పంట నష్టానికి గురైతే రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా స్వయంగా ముఖ్యమంత్రిని తీసుకొచ్చి పంటలను పరిశీలింప చేసి ఎకరాకు పదివేల చొప్పున రూపాయలు 52 కోట్ల నష్టపరిహారాన్ని పంపిణీ చేశానన్నారు. ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేశానని ఇంకా రూపాయలు వంద కోట్లకు పైగా అభివృద్ధి పనులు ప్రగతిలో ఉన్నాయని నియోజకవర్గ ప్రజలు మరొకసారి నాకు అవకాశం కల్పిస్తే ఈ పనులన్ని పూర్తి చేసి పెండింగ్‌లో ఉన్న పనుల కోసం నిధులు తెప్పించి పూర్తి చేస్తానన్నారు. ప్రజలు మంచి మనస్సుతో ఆలోచించి మీ బిడ్డగా మరొకసారి ఆశీర్వదిస్తే ఐదేండ్లు మీ వెంట ఉండి అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖ చైర్మన్ వి.ప్రకాష్, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, నెక్కొండ ఎంపిపి రమేష్ పాల్గొన్నారు.



# ముహూర్తం వేళాయె...

**-నేడు,రేపు నామినేషన్లకు శుభ గడియాలు**

**-అధికారులంతా అప్రమత్తం**

**-జన సమీకరణలో పార్టీ అభ్యర్థులు**

*(పరకాల-ప్రభాతవార్త)*

శుభ గడియలకు వేళాయె..నేడు,రేపు ముహూర్తలు కుదిరాయి. అభ్యర్థులు జన సమీకరణలో తమ బలబలాలను చూపించుకునేందుకు సిద్ధమయ్యారు.ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పార్టీల శ్రేణులలో ఉత్సాహం ఉరకలెత్తుతోంది.అధికారులు ముందస్తు చర్యలు తీసు కుంటున్నారు.ఈ నేపథ్యంలో రెండ్రోజుల పాటు నామినేషన్ల కోలాహలం కనిపించనుంది. ఎన్నికల నామినేషన్లకు ఈ నెల మూడు నుంచి ప్రారంభ మైనప్పటికీ నామినేషన్ల ప్రక్రియ ఊపందుకోలేదు. నామినేషన్ దాఖలుకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకే సమయం ఉండడంతో తిథి, నక్షత్రాలు,పుట్టిన తేదీల ఘడియను వేద పండితులతో చర్చిస్తూ ముహూర్తాలు పెట్టుకున్నారు.9వ తేదీ ఒక్కరోజు మాత్రమే నామినేషన్ గడువు ఉంది.చివరిరోజు హడావుడిగా ఎందుకని ముందుగానే నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు సిద్ధపడు తున్నారు. నామినేషన్లు రావాలని ఆహ్వానాలను పంపుతున్నారు.కొన్ని ప్రదాన పార్టీలు ఈ పాటికే మద్యం, నగదును కూడా సరఫరా చేసి భారీ జన సమీకరణ విజయానికి తొలిమెట్టు అన్నట్లుగా పక్కా వ్యూహంతో వెళ్తున్నారు.

**నామినేషన్ల తరువాత ప్రచారం....**

ప్రధాన పార్టీలోని అభ్యర్థులు ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించినప్పటికీ నామినేషన్ల పర్వం అనంతరం క్షేత్రస్థాయిలో ఓటర్లను ప్రసన్నం చేసుకోవా లని నిర్ణయించుకున్నారు.మూడ్రోజులుగా అసంతృప్తులను బుజ్జగించు కుంటూ సమావేశాలు నిర్వహించుకుంటున్నారు.కొత్త అభ్యర్థులు నియోజ కవర్గంలో ఉన్న ముఖ్యనేతలు ఎవరు గెలవడానికి చేయాల్సిన వ్యూహ లేంటి అనే పనిలో నిమగ్నమయ్యారు.ఇక సిట్టింగ్ అభ్యర్థి గతంలో ఉన్న మైనస్‌లు,ప్లస్‌లను బేరీజు వేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

**అధికారులంతా అప్రమత్తం...**

గురువారం భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు కానున్న తరుణంలో పోలీస్,రిటర్నింగ్ అధికారులు అప్రమత్తమయ్యారు.పార్టీల మధ్య ఎలాంటి చిన్న పొరపాట్లు లేకుండా చూడాలని పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తుంటే రిటర్నింగ్ అధికారులు వీడియోలు,ఫోటోగ్రాఫర్లతో నామినేషన్ల పర్వాన్ని చిత్రీకరించి పగడ్బందీగా వ్యవహరించేందుకు చర్యలు తీసు కుంటున్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్

**మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మీ**

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ బాబు**

*ములుగు, నవంబర్ 8, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మీ బుధ వారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరేం దుకు వచ్చిన ధనలక్ష్మీని, బిఆర్ఎస్ ములుగు జిల్లా ఎన్నికల ఇంచార్జీ, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఫలితాలను చూసి కాంగ్రెస్ పార్టీని విడిచి పెట్టి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ధనలక్ష్మీ తెలిపారు, ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకు తాను శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఎన్నికల ఇంచార్జీ మెట్టు శ్రీనివాస్, జిల్లా నాయకులు కాకుల మర్రి ప్రదీప్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు మూడోసారి పట్టం కట్టండి

**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*రాయపర్తి, నవంబర్ 8, ప్రభాతవార్త*

బిఆర్ఎస్‌కు మూడో సారి పట్టం కట్టి మరో మారు కేసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని పాలకుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని రాగన్నగూడెం, గణేష్ కుంటతండా, జేతురామ్‌తండా, జింకురామ్‌తండా, కేశవపురం, ఎర్రకుంట తండా, ఆరెగూడెం, కొలనుపల్లి, పోతిరెడ్డిపల్లి, జయరామ్‌తండా, వాంకుడోతు తండా, పణ్యానాయక్‌తండాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రజలు కోలాటాలు బతుకమ్మలతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. అవన్నీ కొనసా గాలంటే తిరిగి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తేవాలని ఆయన చెప్పారు. సీఎం కేసిఆర్ సాహసోపేతం నిర్ణయాలు తీసుకొని రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్న ఆలోచనతో వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి ప్రతి ఎకరాకు సాగు అందిస్తున్నారన్నారు. గ్రామాల నుంచి వలస వెళ్లిన రైతులు తిరిగొచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారన్నారు. మారుమూల గ్రామాలను పంచాయతీలుగా చేసి అన్ని విధాలా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా పార్టీ నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి. నయిమ్, గబ్బెట బాబు, ఉందేటి సతీష్, మార్గం సారంగం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు జాజునాయక్, ఎస్సీసెల్ అధ్యక్షుడు సర్పంచ్ గారే నర్సయ్య, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. ఉస్మాన్, పార్టీ నాయకులు చందునాయక్, యూత్ నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, బల్లెం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

మొదటి పేజి తరువాయి :

### మీరు గెలిచినన్ను గెలిపించండి
### ప్రజల సేవ కోసమే రాజకీయల్లోకి వచ్చాను
### కార్యకర్తలను కంటికి రెప్పలాగ కాపాడుకుంటా
### మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నన్ను గెలి పించండి అని వర్దన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక



పూజలు చేశారు. ముందుగా ఆలయానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్ నాగరాజు వస్తున్న సమాచారం అందుకున్న పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలి వచ్చారు. మహిళల కోలాటాలతో పూల జల్లుతో ఆయనకి ఘన స్వాగతం పలికారు. అనంతరం తెలుగుతల్లి సెంటర్ వ ద్ద వాకిటి సంపత్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్ నాగరాజు కా ంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వా నించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఇల్లంద గ్రామం నుండి ర్యాలీగా బయలు దేరి వర్దన్నపేట వరకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. వర్దన్నపేట మండల కేంద్రంలో ఆయనకి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి రావడంతో వర్దన్నపేట జన సంద్రమైంది.



ఆర్వో కార్యా లయంలో ఏఐసీసీఅబ్జర్వార్ దల్మి, వరంగల్ జిల్లా అధ్యక్షు రాలు ఎర్రబెల్లి స్వర్ణ, నియోజకవర్గ ఎల్‌డిఎం ఇంచార్జ్ కుందూరు వెంకటరెడ్డి, అడ్వకేట్ శేఖర్‌తో కలిసి ఎమె ్మల్యే అభ్యర్థి కేఆర్ నాగ రాజు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అది . కారికి సమర్పించారు. అనంతరం వర్దన్నపేటలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్దన్నపేట ప్రజలకు సేవ చేయడాని కే రాజక ీయాల్లోకి వచ్చానే తప్ప భూ అక్రమణలు, రియల్ ఎస్టేట్, కాంట్రాకు ్ట పనులపై ఆసక్తితో రాలేదని ఇక్కడ ఇద్దరు ఎమ్మెల్యేలు ఒకరు అరూరి రమేష్, మరొకరు తన తనయుడు అరూరి విశాల్ అని విమర్శించారు. సొనియా గాంధీ ప్రకటించిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ప్రతి గడప గడపకు వెళ్లడం జరు గుతుందని ఆ క్రమంలో మహిళలు ఆనం దంతో స్వాగతం పలుకుతు న్నారన్నారు. తెలంగా ణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్య కర్తలను కంటికి రెప్ప లాగ



కాపాడుకుంటానన్నారు. సైనికులావలే పని చేస్తున్న కార్యకర్తల అండతో ప్రజల ఆశీర్వదంతో వర్దన్నపేటలో అత్యధిక మెజర్టీతో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ఆశాభావం వ ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి ఆశీర ్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐసీసీ అబ ్జర్వార్ దల్మి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, నియోజక వర్గ ఎల్‌డిఎం ఇంచార్జ్ కుందూరు వెంకటరెడ్డి, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, అడ్వకేట్ శేఖర్, మండల పార్టీ అధ్య క్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్, నాయ కులు మార్నేని వెంకటేశ్వ ర్‌రావు, రాకేష్‌రెడ్డి, పైండ్ల సంపత్, గుండపు వెంకన్న, అరూరి అశోక్, జిల్లా, మండల, నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# వరంగల్ ప్రజలకు పాదాభివందనం

### వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
### ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీర్వాదంతో మరోమారు ఎమ్మెల్యేగా నామినేషన్
### నా గెలుపు నల్లేరు మీద నడకే
### ప్రజల ఆశీర్వాదంతో మరోమారు భారీ మెజార్టీతో గెలుస్తా
### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 08, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గం బట్టల బజార్‌లోని ప్రసిద్ధి గాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు వేద పండితుల ఆశీర్వచనాలతో నామినేషన్ పత్రాలు స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం డిప్యూటీ చైర్మన్ వరంగల్ తూర్పు బిఆర్ఎస్ ఇంచార్జ్ బండ ప్రకాశ్‌తో కలిసి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదటి సెట్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నామినేషన్ కేంద్రంలో రిట్నరింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషాకు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం మున్సిపల్ ఆవరణలో మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, సుమన్ శర్మ ఆశీస్సులతో వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేయాలని, వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వాన నియోజకవర్గ




ప్రజలు తమ కుటుంబ సభ్యునిగా భావించి మంచి మెజార్టీతో గెలిపించిన తూర్పు నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనమన్నారు. రాబోయే రోజుల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు తనను గొప్పగా ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈనెల 10న బిఆర్ఎస్ నాయకులు, ప్రజలతో కలిసి మరోమారు నామినేషన్ వేస్తామని ఆయన తెలిపారు.

# వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలో 4 నామినేషన్ దాఖలు

### 10 వరకు నామినేషన్ల సమర్పణ గడువు

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 08, ప్రభాతవార్త*

వరంగల్ (తూర్పు) 106 నియోజకవర్గంలో బుధవారం 4 నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి, జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. బుధవారం బిఆర్ఎస్ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్నపునేని నరేందర్, విద్యార్థుల రాజకీయ పార్టీ (విటిఆర్‌పి) నుంచి ఉజ్జగిరి కమలాకర్, ఎంసిపిఐ (యు) అభ్యర్థిగా సుంచు జగదీష్, స్వతం త్రనయ అభ్యర్థిగా ఆర్. రవీందర్‌లు నామినేషన్ పత్రాలు అందజేసినట్టు తెలిపారు. శుక్రవారం నాటితో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎఆర్‌ఓలు ఇక్బాల్, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.






# వ్యవసాయ విద్యార్థుల పీఆర్ఎ ప్రదర్శన

*నడికూడ, ప్రభాతవార్త:*



గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ యూనివర్సిటికి చెందిన వ్యవసాయ విద్యార్థులు స్కూల్ ఆర్గనైజర్ భూపాల్‌రాజ్ ఆద్వర్యంలో నడికూడ మండల కేంద్రంలో రైతులకు పీఆర్ఎ ప్రదర్శనలో భాగంగా సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్ వివిద రకాల పంటల గూర్చి చార్టు వేసి రైతులకు వివరించారు. ఎస్ఆర్ యూనివర్సిటి విద్యార్థులు 3 నెలల పాటు గ్రామంలోనే ఉంటూ వ్యవసాయంలో పంటలపై మొదలగు అంశాలపై స్టడీ చేయడం జరిగింది. పంటలలో నూతన విదానాలను, సేంద్రీయ పద్దతులను స్తానిక రైతులకు ప్రదర్శించి అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రాక్టికల్‌గా పంటల సాగు గూర్చి ఎంతో నేర్చుకున్నామని విద్యార్థులు తెలిపారు. గ్రామంలోని రైతులు కూడా విద్యార్థులను అభినందిచారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి సుదర్శన, విద్యార్తులు వి హర్షిత, దీక్షిత, అనుచత్రిక, శ్రేయ, లికిత, మృదుల, నవ్యశ్రీ, సాహితి, శ్రీనిజ, ప్రణవి, దీప్తి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కొండా సురేఖకు పాస్టర్ల మద్దతు

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 08, ప్రభాతవార్త*

తెలంగాణలో పేద, బడుగు, బలహీన వర్గాల బతుకులు మారాలంటే కాంగ్రెస్ పార్టీని గెలవాలని అందుకు ప్రతి ఒక్కరూ చేయి గుర్తుపై ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. 42వ డివిజన్ రుద్రమాంబ నగర్‌లో కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికల కార్యక్రమం దామెరకొండ కరుణాకర్, పూసల కిరణ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కొండా సురేఖ మాట్లాడుతూ పది సంవత్సరాల కేసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయలేదని, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేశారని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణ బిడ్డలు ఆహుతి అవుతుంటే సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని అన్నారు. సోనియా గాంధీపై విశ్వాసంతో ప్రతి ఒక్కరూ చేయి గుర్తుపై ఓటేయాలన్నారు. 6 గ్యారంటీ పథకాల ద్వారా తెలంగాణలో ప్రతి నిరుపేద ఇంటిలో వెలుగులు నిండుతాయని అన్నారు. యువత ఉద్యోగ సంఘాలు, ప్రయివేటు రంగాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు అయోమయానికి గురవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌ను గద్దె దించితేనే రాష్ట్రం బాగు పడుతుందన్నారు. 130 మంది డివిజన్ ప్రజలు, యువకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి సురేఖ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. 13 డివిజన్‌లోని అబ్నుస్ ఫంక్షన్ హాల్‌లో సంఘ కాపరుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం 22వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సయ్యద్ వసీం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్మీ వేడుకల్లో కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లం శివ, మాజీ కార్పొ రేటర్ కత్తెర శాల వేణు, బత్తుల వినోద్, ఇటుకల ఆశోక్, మంతెన సునీత, ఎలుగు సాంభేషం, ర బషీర్, కానుగంటి సహదేవరావు, కంచ మల్లయ్య, ఎలుగు ఆశోక్, గోపాల కుమార స్వామి, కంచె నరేష్, కొట్టె విజయ్ శంకేష్, రాజేందర్, బుల్లెట్ బాషా, కొంగంటి కుమార స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

**బచ్చన్నపేట, నవంబరు 8 ప్రభాతవార్త :**



మండలంలోని గోపాల్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డిపై అభిమానంతో కేసీఆర్ పాలన నచ్చి రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజాసంక్షేమంకోసం పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపిద్దామని పార్టీలో చేరారని తెలిపారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, పాక్స్ చైర్మన్‌పులిగిల్ల పూర్ణచందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనకయ్య, గోపాల్‌నగర్ సర్పంచ్ పర్వతం మధు, వార్డుసభ్యులు, సీనియర్ నాయకులు సిద్ధిరాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి గెలుపునకు విస్తృత ప్రచారం

**దేవరుప్పుల, నవంబరు 8 ప్రభాతవార్త :**



మండలంలోని కామారెడ్డిగూడెంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపుకోసం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎళ్లబోయిన గిరియాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మంత్రి దయారక్‌రావు కామారెడ్డిగూడెం గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామంలో వాడవాడన సీసీరోడ్లు, గ్రామానికి ఇరువైపులా బీటీరోడ్లు ఇంటింటికి మిషన్ భగరథ ద్వారా నీరు అందిస్తున్నారని, కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసిన మంత్రి దయాకర్‌రావును భారీ మెజార్టీతో కామారెడ్డిగూడెం ప్రజలు గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజమ్మ యాదవరెడ్డి, ఎంపీటీసీ మహ్మద్ జాకీర్‌హుస్సేన్, ఉపసర్పంచ్ మరాఠి కృష్ణ, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ సర్పంచ్ చింత సోమయ్య, బీఆర్ఎస్ నాయకులు, మండల మహిళా ప్రధాన కార్యదర్శి కోనేటి పద్మ, దుద్దుల సత్తయ్య, మరాఠి మల్లేశ్, వార్డుసభ్యులు తాటిపెల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి మహేష్, మొలుగూరి శేఖర్, శ్రీను, మహేష్, భిక్షం, చంద్రమ్మ పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు పట్టించుకోని అధికారులు

**చిల్పూర్, నవంబరు 8 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలం లింగంపల్లి నుంచి అబ్దుల్‌నాగారం వెళ్లే రహదారి భారీ వర్షాల కారణంగా రోడ్డు మూలమలుపులు కూలిపోవడంతో రైతులు, గ్రామ ప్రజలు విన్నవించినా పట్టించుకోవడం లేదని, మూలమలుపు ఉండడం వల్ల చాలామంది ప్రమాదాలకు గురై మరణించారని రైతులు, గ్రామ ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా తక్షణమే ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్డు మరమ్మతు చేయాలని కోరారు.

# నేనే లోకల్.. మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి

### -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర

**రఘునాథపల్లి, నవంబరు 8 ప్రభాతవార్త :**

సోనియాగాంధీ తెలంగాణ ప్రజల సంక్షేమంకొరకు ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. బుధవారం గడప గడపకు ఆరు గ్యారంటీలు కార్యక్రమాన్ని కుర్చపల్లి అయ్యవారి గూడెం, కోమల్ల, గోవర్ధనగిరి గ్రామాలలో కాంగ్రెస్ ముఖ్యనాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిర మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను రెండుసార్లు ఎన్నికల సమయంలో మాయమాటలతో నమ్మించి ఓట్లు దండుకున్న కేసీఆర్, సీఎం అయ్యాక ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ఫామ్‌హౌస్‌లో ఉంటూ అధికారాన్ని కుటుంబానికి అప్పగించి ప్రాజెక్టుల పేరుతో ప్రజల సొమ్మును వేలకోట్లు దోచుకున్నది కేసీఆర్ కుటుంబం కాదా అనిప్రశ్నించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పేరుతో ప్రజలను నమ్మించి నయవంచనకు గురిచేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా అని విమర్శించారు. రెండుసార్లు మంత్రి పదవి, ఒకసారి ఉపముఖ్యమంత్రి పదవి, ప్రస్తుతం ఎమ్మెల్సీగా



ఉన్న కడియం శ్రీహరి నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారని ప్రజలను ఓట్లు అడుగుతున్నారంటు సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడదూరంలో ఉంచారని ఆమె ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఫీజురియంబర్స్‌మెంట్, 108, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకొరకు అమలు పరిచిన ఘనత కాంగ్రెస్‌పార్టీకి దక్కుతుందన్నారు. అదేవిధంగా సోనియాగాంధీ రాబోయే ఎన్నికల్లో పేద ప్రజల సంక్షేమం కోసం మహాలక్ష్మీ పేరుతో మహిళలకు నెలకు రూ.2500చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, రైతు భరోసా పేరుతో 15వేలు అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపేరుతో ఇంటిస్థలం లేని పేదలకు ఇంటిస్థలంతోపాటు ఇల్లు నిర్మాణానికి ఐదులక్షల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. చేయూత పథకం ద్వారా ఇంట్లో ఇద్దరు భార్యభర్తలు ఉంటే రూ.5వేలు ఒక్కరు ఉంటే నాలుగువేలు పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. విద్య భరోసా పథకం ద్వారా మధ్యతరగతి విద్యార్థులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం అమలుచేసి తీరుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ చేతిగుర్తుకు ఓటువేసి గెలిపిస్తే నియోజకవర్గంలోని గ్రామలు అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. అనంతరం వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ, ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, జిల్లా పార్టీ నాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, గాదెరమేష్, మేకల నరేందర్, కోళ్లరవి, కావటి భాస్కర్, తోటకూరి రమేష్, యువరాజ్, తాటికొండ వెంకటేశ్, మంద రమేష్, మినుముల యాదవరెడ్డి, మినుముల వెంకట్‌రెడ్డి, కొంరెల్లి, గొల్లూరి పృథ్వి, నీలం యువరాజ్ పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంగిస్తే కఠినచర్యలు : డీసీపీ సీతారాం

**తరిగొప్పుల, నవంబరు 8 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని ఏన్యానాయక్ తండా చౌరస్తా వద్ద రానున్న ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం బుధవారం తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరిగేందుకు గట్టి బందోబస్తు, పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఎన్నికల



నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహన తనిఖీలు పటిష్టంగా నిర్వహించాలని స్పెషల్ టీంకు తెలిపారు. అదేవిధంగా మండలంలోని శాంతిభద్రతలు, సమస్యల వివరాలు స్థానిక ఎస్ఐ దూదిమెట్ల నరేష్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, బీఎస్ఎఫ్ సిబ్బంది, ఎంపీవో మిస్బా ఆలం ఉన్నారు.

# ఆదరించి ఆశీర్వదించండి..

### -ఎవరికీ అన్యాయం చేయలేదూ.. చేయను..

### - బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

**చిల్పూర్, నవంబరు 8 ప్రభాతవార్త :**

ముప్పై సంవత్సరాల పదవీకాలంలో ఎవరికి ఏ అన్యాయం చేయలేదని, చేయనని తనను ఆదరించి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కోరారు. చిల్పూర్ మండలంలో బుధవారం శ్రీపతిపల్లి, లింగంపల్లి, కొండాపూర్, మల్కాపూర్, వెంకటాద్రిపేట, రాజవరం, వెంకటేశ్వరపల్లె, దేశాయితండా గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి అన్ని గ్రామాల ప్రజలు అపూర్వంగా బతుకమ్మ, కోలాటాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలో చిల్పూరు మండలంలోని గ్రామాలు పెద్దపీటం అని చెప్పారని, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతీ



ఊరికి సీసీరోడ్డు, ట్యాంకులు, మహిళలకు కమిటీహాళ్లు, బడులు నేను ఇచ్చినవేనని తెలిపారు. ముప్పై సంవత్సరాల పదవీకాలంలో ఎవరికి ఏ అన్యాయం చేయలేదని, ఎవరికైనా నేను అన్యాయం చేసినట్లు ఉంటే అందరి గ్రామ సమక్షంలో ముక్కు నేలకురస్తానన్నారు. నా పనితీరు నచ్చితేనే మళ్లీ బీఆర్ఎస్ పార్టీకి ఓటువేసి నన్ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచి ప్రమాణ స్వీకారం చేశాక ఆరునెలల మాసాలలో కొమ్ముగుట్టనుంచి శ్రీవారిపల్లి నుంచి నర్మెట వరకు డబుల్‌రోడ్డు వేయిస్తానన్నారు. ఫతేపూర్ అలాగే మల్లన్నగండి నుంచి 14కోట్ల రూపాయలతో మంజూరుచేసి ఆరు మాసాలలో చిల్పూరు మండలానికి నీళ్లు వచ్చేవిధంగా చేస్తానన్నారు. 24గంటల కరెంటు కావాలంటే కారు గుర్తుకు ఓటువేయాలని, మూడుగంటల కరెంటు సరిపోతుందనుకుంటే కాంగ్రెస్ పార్టీకి ఓటువేయండని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక అన్నిరకాల సమస్యలు తీరుతాయని, వికలాంగులకు, రైతుబంధు, రైతుబీమా పెంచుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భూక్య రమేష్‌నాయక్, చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధరనరావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, శ్రీపతిపల్లి గ్రామసర్పంచ్ కేసిరెడ్డి ప్రత్యూషరెడ్డి మనోజ్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్, ఉపసర్పంచ్ గొంగిడి అనురాధ, మాజీ సర్పంచ్ కొయ్యడ రాందాస్, కొండాపూర్ సర్పంచ్ లోడం రజిత రవీందర్, గ్రామశాఖ అధ్యక్షులు గాలిప్రవీణ్, లింగంపల్లి సర్పంచ్ ఏదునూరి రవీందర్, గ్రామశాఖ అధ్యక్షులు రచ్చరవీందర్, మల్కాపూర్ సర్పంచ్ కొంగరి రవి, గ్రామశాఖ అధ్యక్షులు మాధవరెడ్డి, జనగాంయాదగిరి, కొండరఘుపతి, వెంకన్న, మరుపెల్లి తిరుమలదేవి, యాకూబ్, లలితాదేవి, పోలపల్లి రంజిత్‌రెడ్డి, గుర్రపు వెంకటేశ్వర్ల, అలుగు అశోక్, రంగురమేష్, పిట్టల కిష్టయ్య, ఉడుత వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా ఎన్నికల అధికారి,**

**కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :*

తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలు-2023 సజావుగా నిర్వహించడానికి జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అధ్యక్షతన ఎన్నికల నోడల్ అధికారులు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి కావాల్సిన శిక్షణా తరగతులు ఇప్పటికే విడుతల వారీగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన నోడల్ అధికారులకు మాస్టర్ ట్రైనర్స్ చే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ సీయు, బీయు,



వీవీప్యాట్ల నిర్వహణ, అవగాహన తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇచ్చారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతీ పనిని జాగ్రత్తగా నిర్వహించాలని ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మూడు నియోజకవర్గాల వారీగా ఎన్నికల నోడల్ అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునేందుకు ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలను తనిఖీచేసి అన్నిచర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సహాయ అధికారిని సుహాసిని, ఎన్నికల నోడల్ అధికారులు ఇస్మాయిల్, వినోద్‌కుమార్, రంగాచారి, అనిల్‌కుమార్, మొగులప్ప, కొండల్‌రెడ్డి, చంద్రశేఖర్, డాక్టర్ ప్రశాంత్, రాజేందర్‌రెడ్డి, ఏవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

*జనగామ టౌన్, నవంబరు 8 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జనగామ జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ నిరంతర ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా ప్రజల వెన్నంటి ఉంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ దేశ వ్యాప్తంగా అనేకమంది అభిమానులను సంపాదించుకున్న మహోన్నత వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్‌నాయకులు సర్వల నర్సింగరావు, ఉడుత రవి, కొత్త కరుణాకర్‌రెడ్డి, బనుక శివరాజ్ యాదవ్, గనిపాక మహేందర్, దూడల సిద్దయ్య, లింగాల నర్సిరెడ్డి, దాసరి శేఖర్, ఈర్ల లక్ష్మణ్, గజె అనిల్, మచ్చప్రవీణ్, బత్తినినిఖిల్, అరవింద్‌గౌడ్, కర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

**- దేవరుప్పులలో..:** దేవరుప్పుల మండలకేంద్రం జనగామ-సూర్యాపేట జాతీయ రహదారి ప్రధాన కూడలివద్ద బుధవారం మండలపార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూరినత, ఎస్సీసెల్ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, మల్లారెడ్డి బోనగిరి యాకస్వామి ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బాణాసంచా కాల్చి మండల ముఖ్యనాయకుల సమక్షంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డిరాజుల రమేష్, తోటకూరి రమేష్, పులిగిల్ల వెంకన్న శ్రీకాంత్, ప్రకాష్, నిఖిల్, మహేందర్, ప్రవీన్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యశస్వినిరెడ్డి నామినేషన్ సందర్భంగా రేవంత్‌రెడ్డి రాక

*పాలకుర్తి, నవంబరు 8 ప్రభాతవార్త :*



పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి కోడలు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్వినిరెడ్డి నామినేషన్ సందర్భంగా ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్‌రెడ్డి, ఆదివాసి ముద్దుబిడ్డ ఎమ్మెల్యే సీతక్క హాజరవుతున్నారు. మండలకేంద్రంలోగల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతందని, నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో బొంద పెట్టాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వ భ్రమ నుంచి మేల్కొని నేడుజరగబోయే విజయభేరి సభలో ఎవరూ ఊహించని విధంగా దయాకర్‌రావు గుండెలు అదిరేలా స్వచ్చందంగా అందరు హాజరై పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి మీ వంతు కృషిచేసి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా నాయకులు, నియోజకవర్గ మండలపార్టీ అధ్యక్షులు, మండల ముఖ్య సీనియర్ నాయకులు, ఎస్సీ, బీసీ మైనార్టీ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు, తదితరులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మాయమాటలు నమ్మేరోజులు పోయాయి

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే**

**అభ్యర్థి కొమ్మూరిప్రతాప్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :*

బీఆర్ఎస్ పార్టీ మాయమాటలు నమ్మేరోజులు పోయాయని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరిప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం జనగామ మండలం యశ్వంతాపూర్, శామీర్‌పేట, పసరమడ్ల, ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ ప్రజలను అప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరిప్రతాప్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ అబ్జర్వర్ శ్రీనివాస్ మన్నెతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి ఇప్పటికి పదిసంవత్సరాలుగా చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తామంటే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. 2014 ఎన్నికల్లో,



2018ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏమైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. అకాల వర్షంతో పంటనష్టపోయిన రైతులకు పంటనష్టపరిహారం ఇంతవరకు ఇవ్వకుండా మోసంచేసింది ఎవరని, నిరుద్యోగభృతి, ఫీజురియంబర్స్‌మెంట్ పథకాన్ని నిలిపి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడింది మీరు కాదా అని విమర్శించారు. మీ మాయ మాటలు నమ్మేస్థితిలో ప్రజలు లేరని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను చూసి బీఆర్ఎస్ ప్రభుత్వానికి గుబులు పుట్టి ఓటమి భయంతో ప్రజలను మభ్యపెట్టి తప్పుడు ప్రచారాలు చేసుకుంటు పోతున్నారన్నారు. కార్యక్రమంలో సర్వల నర్సింగరావు, చిర్ర సత్యనారాయణరెడ్డి, ధర్మ గోవర్ధన్‌రెడ్డి, కొత్త కరుణాకర్‌రెడ్డి, బనుక శివరాజ్ యాదవ్, గనిపాక మహేందర్, జినుకల రాజు, దూడల సిద్దయ్య, మెరుగు బాలరాజు, లింగాల నర్సిరెడ్డి, బడికె కృష్ణస్వామి, కట్టకృష్ణ, దాసరి శేఖర్, ఆలేటి సిద్దిరాములు, లక్ష్మణ్, బాల్నె నరేష్, కామునిజయశ్రీనివాస్, గుజ్జుల మధు, దేవులపల్లి నారాయణ, సుధగానికృష్ణ, ఆనందం, కుమార్, మహేష్,ప్రకాష్, పృధ్వి, శేఖర్, ప్రకాష్‌యాదవ్, ప్రభాకర్, అరవింద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## అస్వస్థతకు గురైన ట్రైన్ లోకో పైలట్

*జనగామ, నవంబరు 8 ప్రభాతవార్త :*



హైదరాబాద్‌కు చెందిన జాడిరమేష్ అనే ట్రైన్ లోకోపైలట్ ప్రస్తుతం సెలవులు ఉండగా దక్షిణమధ్య రైల్వేకు సంబంధించిన శిక్షణకోసం హైదరాబాద్‌లోని తన ఇంటినుంచి కాజీపేటకు వచ్చారు. శిక్షణ పూర్తిచేసుకుని తిరిగి షిర్డీ ఎక్స్‌ప్రెస్‌లో సికింద్రాబాద్‌కు బయలుదేరారు. చిన్నపెండ్యాల-స్టేషన్‌ఘన్‌పూర్ మధ్యలో అనారోగ్య సమస్యలు తలెత్తడంతో ప్యాసింజర్ భోగిలో ఉన్న అతడిని చివరి కంపార్ట్‌మెంట్ గార్డు విధులు నిర్వహించే బ్రేక్‌పాయింట్‌కు తరలించారు. అంతకుముందే జనగామ రైల్వేస్టేషన్‌కు సమాచారం అందించగా జీఆర్‌పీల సహాయంతో ఆంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచారు. జనగామ రైల్వేస్టేషన్‌లో ట్రైన్‌ను ఆపి జాడి రమేష్‌ను జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని జీఆర్‌పీ హెడ్‌కానిస్టేబుల్ రమణారెడ్డి, జీఆర్‌పీ కానిస్టేబుల్ నరేష్‌యాదవ్ రమేష్‌కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

## రెడ్‌ఫ్లాగ్ అభ్యర్థిగా మాన్యపు భుజేందర్ నామినేషన్

*పాలకుర్తి, నవంబరు 8 ప్రభాతవార్త :*



పాలకుర్తి నియోజకవర్గం ఎంఎల్‌పీఐ రెడ్‌ఫ్లాగ్ అభ్యర్థిగా మాన్యపు భుజేందర్ బుధవారం నామినేషన్ వేశారు. ఈసందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్‌సింగ్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ పత్రాలను పరిశీలించిన అధికారులు పత్రాలను ఆమోదించారు. ముందుగా పాలకుర్తి సెంటర్‌లోని తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి సత్యవర్ధన్, ఆంధ్ర కార్యదర్శి మరీదు ప్రసాద్‌బాబు, ఎన్నికల విభాగం కార్యదర్శి డి.రాజేష్, రాష్ట్ర నాయకులు సుధనాల భాస్కర్ ఎస్‌కె.మోహిద్దిన్, శశిదర్, సరిత, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కడియం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోచేరిన కాంగ్రెస్ నాయకులు

*చిల్పూర్, నవంబరు 8 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ గౌడసంఘం మండల అధ్యక్షులు గణగోని రమేష్, కాంగ్రెస్ ఎంపీటీసీ అభ్యర్థి అంబటి శోభారాణి పరమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో బుధవారం ఎంపీపీ సరిత బాలరాజు ఆధ్వర్యంలో పొన్నం శ్రీనివాస్, రంగరాజు, మహ్మద్ షకీల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి వారికి పార్టీకండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు మాచర్ల స్వామి, ఉపసర్పంచ్ పిట్టల మహేందర్, మాజీ సర్పంచ్ తమ్మలిరాజు, మాజీ ఎంపీటీసీ మాచర్ల మంజుల, ప్రవీణ్, బుగులు వెంకటేశ్వరస్వామి, దేవస్థానం మాజీ చైర్మన్ సట్ల రాజయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి రజనీకుమార్, ఆవుల రాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గండ్ర గెలుపు కోసం విస్తృత ప్రచారం

### ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న నాయకులు

*భూపాలపల్లి, నవంబర్08, ప్రభాతవార్త*



భూపాలపల్లి నియోజక వర్గ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డిని మరో మారు గెలిపించాలనే తపనతో నాయకులు, కార్యకర్తలు పట్టణం, గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మూడవ సారి ఎంఎల్ఎగా గెలిపించాలని ఆ పార్టీకి చెందిన శ్రేణులు రాత్రింభవళ్లు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. శాసనసభలో 10 ఏళ్లపాటు, ఎంఎల్ఏగా అనుభవం కలిగిన గండ్ర వెంకటరమణారెడ్డి గెలిస్తే నియోజక వర్గం మరింత అభివృద్ధి భాటలో పయనిస్తుందని, అభివృద్ధికి మారు పేరు అయిన గండ్రను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. నియోజక వర్గంలో మంచి పట్టున్న గండ్ర వెంకటరమణారెడ్డికి యువకులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలిపించుట కోసం గత కొద్ది రోజుల నుండి ప్రచార పర్వంను కొనసాగిస్తున్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలోని శాయంపేట, రేగొండ, గణపురం, భూపాలపల్లి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో కారు గుర్తును గెలిపించాలని కోరుతున్నారు. నియోజక వర్గంలో అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డితో పాటు వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతంరెడ్డి, పార్టీకి చెందిన జడ్పీ టీసీలు, ఎంపిపి, ఎంపిటీసీ, సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులైన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రచార పర్వంలో ముమ్మరంగా పాల్గొంటున్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రజా రంజక పధకాలను ప్రజలకు వివరించటంతో పాటు భూపాలపల్లి నియోజక వర్గంలో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి చేపట్టిన అభివృద్ధిని నియోజక వర్గ ప్రజలకు వివరిస్తున్నారు. జిల్లా ఏర్పడిన అనంతరం పట్టణంలో జరిగిన అభివృద్ధి, జిల్లాకు మెడికల్ కాలేజి, 100 పడకల ఆసుపత్రి, ఆయూష్ ఆసుపత్రి, బైపాస్ రోడ్డు, ఇతర అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. సింగరేణి కాలనీల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంకు చెందిన బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆద్వర్యంలో నాయకులు కార్మిక వాడల్లో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. కార్మికల కోసం 2000 క్వార్టర్స్ నిర్మాణంతో పాటు డిస్మిస్ కార్మికులకు తిరిగి ఉద్యోగాలు ఇప్పించటం వంటి అనేక ప్రయోజనాలను వివరించటం జరుగుతున్నది. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబుతో పాటు ఇతర బిఆర్ఎస్ చెందిన కౌన్సిలర్‌లు, కో ఆప్సన్ మెంబర్‌లు ఆయా వార్డులలో ప్రచారం ముమ్మరం చేశారు. పట్టణ అభివృద్ధి కోసం గండ్ర చేసిన పనులను వివరిస్తున్నారు. మరో మారు గెలిపిస్తే పట్టణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ చేసి మరింత అభివృద్ధి చేస్తారని హామీ ఇస్తున్నారు.దీంతో గండ్ర గెలుపు కోసం నిరంతం పార్టీ శ్రేణులు కష్టపడి ప్రచారం చేయటం జరుగుతున్నది.

## మతోన్మాద బీజేపీ, అవినీతి బిఆర్ఎస్‌లను ఓడించాలి

*భూపాలపల్లి, నవంబర్08, ప్రభాతవార్త*




మతోన్మాద బీజేపీ, అవినీతి బిఆర్ఎస్ పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక నాయకులు కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం తెలంగాణ జాగో కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజలకు వివరిస్తూ ఈ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను ఓడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేదిక కన్వీనర్ ఆకునూరి మురళి, ప్రొఫేసర్ లక్ష్మినారాయణ, వివేక్‌రెడ్డి, ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్, పిడిఎస్‌యు రాష్ట్ర అద్యక్షులు మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరి చంద్రగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన గండ్ర సత్తన్న

*భూపాలపల్లి, నవంబర్08, ప్రభాతవార్త*




భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ అభ్యర్థిగా బుధవారం గండ్ర సత్యనారాయణరావు నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం మద్యాహ్నం నామినేషన్ పత్రాలను భూపాలపల్లి రిటర్నింగ్ ఆఫీసర్ రమాదేవికి అందజేశారు. గండ్ర సత్తన్న వెంట డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కటంగూరి రాంనర్సింహారెడ్డి, గాజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రమణన్న గెలుపు కోసం జోరుగా ప్రచారం

*భూపాలపల్లి, నవంబర్08, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలో మున్సిపాలిటి పరిధిలోని 2వ వార్డులోని జంగేడు మొయిన్ రోడ్డు, ఆకుదారివాడ, ఫక్కిర్‌గడ్డ ప్రాంతాల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర రమణన్నను గెలిపించాలని కోరుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, వార్డు కౌన్సిలర్ ఆకుదారి మమత రాయమల్లు, నాయకులు బుర్ర రాజుగౌడ్, బుర్ర మనోజ్‌గౌడ్, కోలా రాయమల్లు ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో నాయకులు పెద్దిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, విస్లావత్ తిరుపతి నాయక్, చిదురాల మల్లయ్య, బీమనపల్లి మహేందర్, మాచర్ల నరసయ్య, దేవర ముత్తు, నల్లవెల్లి రవి, శ్రీకాంత్ పటేల్, బుర్ర మహేష్, రాజారాం, సుంకే వెంకటేష్, రఫీక్, మనోహర్, తరుణ్, అనిల్, మోహన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నామినేషన్ వేయనున్న ఎంఎల్ఎ గండ్ర

### నియోజక వర్గం నుండి తరలిరానున్న శ్రేణులు

*భూపాలపల్లి, నవంబర్08, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. ఇందుకోసం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నియోజక వర్గం నుండి తరలిరానున్నారు. నియోజక వర్గంలోని భూపాలపల్లి, గణపురం, చిట్యాల, రేగొండ, టేకుమట్ల, గొరికొత్తపల్లి, మొగుళ్లపల్లి, శాయంపేట మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలించుటకు అన్ని ఏర్పాట్లు చేశారు. నామినేషన్ సందర్భంగా అన్ని మండలాల నుండి అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కానుండటంతో పార్టీకి చెందిన నాయకులు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. వేలాది మంది కార్యకర్తలు, అభిమానలు సమక్షంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం రిటర్నింగ్ ఆధికారికి నామినేషన్ వేసేందుకు గండ్ర వెంకటరమణారెడ్డి అనుచరులు ఏర్పాట్లు చేశారు. గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం ఉదయం నామినేషన్ వేస్తున్న సందర్భంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్ కోరారు.

## జోరందుకున్న హస్తం..

*దేవరుప్పుల, నవంబరు 8 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం సీతారాంపురం, ధరావత్ తండా, పెద్దమడూరు, ధర్మాపురం గ్రామాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి సమక్షంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నల్ల శ్రీరాములు, మండల యూత్ అధ్యక్షులు బోనగిరి యాకస్వామి, జిల్లా నాయకులు రుద్రోజు భాస్కరచారి ఆధ్వర్యంలో సీతారాంపురం గ్రామ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, వార్డుసభ్యులు నిమ్మల గణేష్, గ్రామ మాజీ అధ్యక్షుడు దూడల రాజు, గ్రామ యూత్ అధ్యక్షుడు ఆలకుంట్ల ప్రవీణ్, గుంటి భీమేష్, వన్నెకాల కుమార్, కున్సోతు లక్ష్మణ్ వివిధ గ్రామాల ముఖ్యనాయకులు, వార్డుసభ్యులు బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఇనుమల నాగరాజు, ఒడపల్లి రవీందర్, బస్వా జాంగిర్, పైండ్ల అనిల్, బస్వ సోమయ్య, నర్సయ్య, కందుల భాస్కర్, లడే నరేందర్, చీమల బీరయ్య, ఆలకుంట యాదయ్య, బాలరాజుపెద్ది సోమయ్య, వెంకన్న, నిఖిల్ పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభ పోస్టర్ విడుదల

*భూపాలపల్లి, నవంబర్08, ప్రభాతవార్త*



ఈనెల 11న హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అద్యక్షులు బట్టు విజయ్‌కుమార్ ఆద్వర్యంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ ఆద్వర్యంలో 29 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని మంద క్రిష్ణమాదిగ ఆద్వర్యంలో అలుపెరగని పోరాటం చేయటం జరుగుతుందన్నారు. రాజకీయ రంగంలో అమలు జరుగుతున్న ఎస్సీలకు రిజర్వేషన్ ఫలాలు అందలనే లక్ష్యంతో పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఉప కులాల ప్రజలకు విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్ధిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధిలోకి రావటానికి మార్గం ఏర్పడుతుందని అన్నారు. ఈనెల 11న నిర్వహించే విశ్వరూప మహాసభకు దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి హాజరు అవుతున్నందున అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంజపల్లి ప్రవీణ్, మేకల తిరుపతి, లక్ష్మయ్య, రాజు, గుర్రం సమ్మయ్య, రాజేందర్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

*జఫర్‌గడ్, నవంబరు 8 ప్రభాతవార్త :*

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, సర్పంచ్ మంద మల్లేశ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇల్లందుల యాదగిరి, ఇల్లందుల అనిల్, ఇల్లందుల యాదయ్య, గొట్టె శంకర్, సంతోష్, గొట్టెరాజు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నూకల మల్లేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ నాగరాజు, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి యశోద జనార్దన్, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి యాదగిరిస్వామి, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, కుంభోజి శ్రీనివాస్, సింగిరెడ్డి మాధవులు, రేణుక సతీష్; తాళ్లపల్లి శ్రీనివాస్, జోగుస్వామి, పెండ్లి శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్, తాళ్లపల్లి కొండల్, నర్సింగోజు స్వామి, మందపురి సతీష్, గర్వంధుల శేఖర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

# మానుకోటలో కొనసాగుతున్న నామినేషన్‌లు










మహబూబాబాద్, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మహబూబాబాద్ నియోజకవర్గంలో నామినేషన్‌ల పర్వం కొనసాగుతుంది. ఇందులో భాగంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నుండి మహబూబాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ భూక్యా మురళీనాయక్, బిఆర్ఎస్ పార్టీ నుండి మానుకోట పట్టణానికి చెందిన బానోత్ శంకర్‌నాయక్, సిపిఐ(ఎంఎల్) పార్టీ నుండి మానుకోట పట్టణానికి చెందిన బట్టు భిన్నమ్మ, బిజెపి పార్టీ నుండి హుస్సేన్‌నాయక్ సతీమణి జమున నామినేషన్‌లు దాఖలు చేశారు. మొత్తంగా బుధవారం ఒక్కరోజే 4నామినేషన్‌లు దాఖలు అయ్యాయి.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కార్మికుల వేతనాలపై పార్టీలు హామి ఇవ్వాలి



ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి జరుగు సాధారణ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో అసంఘటిత రంగాల కార్మికులకు కనీస వేతన హామీ అమలు వాగ్దానం ఎందుకు చేయడం లేదని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.రామయ్య ప్రశ్నించారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో కొత్తపల్లి రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలమంది కార్మికులు కనీస వేతనానికి నోచుకోవడంలేదని వారికి ఉపాధి, ఉద్యోగభద్రత చట్టం లేదన్నారు. రాష్ట్ర జనాభాలో 30 నుండి 40శాతం ఉన్న అసంఘటిత రంగాల కార్మికులు ప్రధాన రాజకీయ పార్టీలను నిలదీయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ కార్మికుల హక్కులను కాలరాసి నూతన లేబర్‌కోడ్‌లను కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొచ్చారని దీనిపై ఆయా పార్టీలు తమ వైఖరిని ప్రకటించాలన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ వేతనాలు నాలుగు నెలల నుండి రావడం లేదని, మోడల్ స్కూల్స్, హాస్టల్ వర్కర్స్ వేతనాలు ఇవ్వడం లేదని ఇలా అనేక రంగాల సమస్యలపై దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం, సహాయ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జక్కుల యాకయ్య, కార్యవర్గ సభ్యులు బీకు, శ్రీరాం పుల్లయ్య, లచ్చయ్య, వెంకన్న, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# భీమా చేయండి.. ధీమాగా ఉండండి



**-ఒక్క గంటలో డెత్‌క్లైమ్ చెక్కు అందజేత**

**-ఎస్‌బియం వెంకటేశ్వర్లు**

మహబూబాబాద్, నవంబర్8, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు జీవితభీమా చేసి ధీమాగా ఉండాలని మహబూబాబాద్ జీవితభీమా సంస్థ(ఎల్.ఐ.సి) కార్యాలయ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సంస్థలో పాలసీ తీసుకొని అకాల మరణం చెందిన వ్యక్తి మోరం శ్రీను డెత్‌క్లైమ్‌కు సంబందించిన ఫారాలు కార్యాలయంలో అందజేసిన ఒక్క గంటలోనే చెక్కును నామినిగా ఉన్న తన భార్య మోరం సరోజకు అందజేశారు. ఈ సందర్బంగా సరోజ మాట్లాడుతూ.. ప్రతి యెటా సంపాదనలో కొంత వెనకేసుకొని ఎల్ఐసి పాలసీని తీసుకున్నామని మా ఎజెంట్ వెంకటరమణారెడ్డి క్రమంతప్పకుండా ప్రతి యెటా వచ్చి పాలసీ డబ్బులను తీసుకొని రశీదు ఇచ్చేవారని తెలిపారు. కట్టుకుంటూ వచ్చామన్నారు. నా భర్త శ్రీను అకాల మరణం చెందడంతో బాధలో ఉన్న నాకు ఎల్ఐసి వారు నా కుటుంబానికి అండగా ఉండి పాలసీకి సంబందించిన డెత్‌క్లైమ్ చెక్కును అందజేసినందున ఎజెంట్‌కు, ఎల్ఐసి సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. బ్రాంచ్ చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పాలసీ తీసుకొని దానిని క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. మార్కెట్‌లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ సంస్థలు పాలసీలు కట్టించుకోవడం వరకే అని తదుపరి పాలసీ దారునికి ప్రమాదం సంభవించిన సమయంలో డబ్బులు చెల్లించకుండా డెత్‌క్లైమ్‌లను తిరస్కరించిన అనేక కంపెనీలు ఉన్నాయన్నారు. అన్ని సంస్థలతో పోల్చుకుంటే జీవితభీమా సంస్థ భారతదేశంలో డేత్‌క్లైమ్‌లు చెల్లించడంలో మొదటిస్థానంలో ఉందని గర్వంగా చెప్పుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మంతుబాబు, లాల్‌సింగ్, మంగ్య, శంకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని ఆదరిస్తే రాష్ట్రంలో డబుల్‌ఇంజన్ సర్కార్: హుస్సేన్‌నాయక్



మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

తెలంగాణ ప్రజలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఆదరిస్తే అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉంటూ డబుల్ ఇంజన్‌సర్కార్ కొనసాగుతుందని తద్వారా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకపోతుందని బిజెపి మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్ధి జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని నడివాడ, చోక్లతండా, రేగడితండా గ్రామపంచాయతీలలో ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో పలు పథకాలకు నిధులు కేటాయిస్తే వాటిని తప్పుదోవ పట్టించి తామే మొత్తం ఖర్చు చేస్తున్నట్లు బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మే పరిస్థితిలో లేరని రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు బిజెపిలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సిద్దార్ధరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు నవీన్‌నాయుడు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, సతీష్, సురేష్, రాంబాబు, కిరణ్, లాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు

మహబూబాబాద్, నవంబర్8, ప్రభాతవార్త



మహబూబాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్ధిగా బానోత్ శంకర్‌నాయక్ బుధవారం నామినేషన్ సమర్పించనున్నందున ముందుగా ఆయా ఆలయాల్లో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధిక మెజార్టీ సాధించడం ఖాయం అన్నారు. సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలే పార్టీని అగ్రస్థానంలో నిలబెడుతాయన్నారు. బిఆర్ఎస్ నాయకత్వంలోనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజలు ఆలోచించి అభివృద్ధికే పట్టం కట్టాలన్నారు. ఆయన వెంట ఆయన సతీమణి సీతామహాలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు రంగయ్య, కూతురు బానోత్ తేజస్విని ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



మహబూబాబాద్ రూరల్, నవంబర్8, ప్రభాతవార్త

సమాజంలో విద్యార్ధిని విద్యార్ధులు చెడుమార్గాలవైపు ఆలోచన చేయకుండా భవిష్యత్తుపై దృష్టిసారించాలని బదిలీపై వెళ్లిన ప్రభుత్వ ఉపాధ్యాయులు వెంకట్రాంనర్సయ్య, గురునందరావు, నరేష్‌కుమార్, సంజీవలు అన్నారు. బుధవారం మండలంలోని కంబాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా తోటి ఉపాధ్యాయులతో పాటు విద్యార్ధిని విద్యార్ధులు ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు గురునందరావు పాఠశాల అభివృద్ధికై రూ.10వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, గైరబోయిన ఉప్పలయ్య, సతీష్‌కుమార్, సోహేన్, సోమేశ్వర్, తిరుపతి, మల్లారెడ్డి, శోభారాణి, రూబీ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రావు, శ్రీధర్, వనజ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

కురవి, నవంబర్8, ప్రభాతవార్త

రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని మండలంలోని మొద్దుగులగూడెం కాంగ్రెస్‌పార్టీ నాయకులు అన్నారు. బుధవారం పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్ధి రాంచంద్రునాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు.

## విశ్వరూప మహసభను జయప్రదం చేయండి

గార్ల, నవంబర్8 ప్రభాతవార్త:

మందకృష్ణమాదిగ ఆద్వర్యంలో ఈనెల11న హైదరాబాద్‌లో ఎస్సి రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలని జరిగే మాదిగ, మాల ఉపకులాల విశ్వరూప మహసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ మండల ఇన్‌చార్జ్ పోలపాక ఎల్లయ్య కోరారు. బుధవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. విశ్వరూప మహసభలకు ప్రధానమంత్రి మోది ముఖ్య అతిధిగా హజరుకానున్నారని తెలిపారు. మాదిగ, మాలుపకులాల చట్టబద్దతపై ఐక్యంగా పోరాడాలని, అత్యధిక సంఖ్యలో మహసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కొత్తపల్లి వెంకన్న మాదిగ, కొమర రమేష్‌మాదిగ, సీనియర్ నాయకులు గిన్నారపు సీతారాములు, గిన్నారపు మురళి తారకరామారావు, ఉదయ్‌భాస్కర్, తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో చేరికకు తరలిన నేతలు

గార్ల, నవంబర్8 ప్రభాతవార్త:

జడ్పిటిసి, అధికార బిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచులు, ఎంపిటిసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మలిదశ తెలంగాణ ఉద్యమనాయకులు సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆద్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరికకు భారిసంఖ్యలో వివిధ వాహనాలలో ఖమ్మం బయలు దేరివెళ్లారు. ఖమ్మం పొంగులేటి సొంతనివాసంలో వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆద్వర్యంలో 500లకు పైగా కోరంకనకయ్య సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టిలోకి చేరినవారిలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, 8మంది సొసైటి డైరక్టర్లు, గార్ల సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ముల్కనూరు సర్పంచ్ వట్టం జానకీరాణి, బిఆర్ఎస్‌తండా సర్పంచ్ బానోత్ ప్రవళిక, పెద్ద, చిన్నకిష్టాపురం సర్పంచులు గంగావత్ కుంతీ, రుక్మిణి, సీతంపేట సర్పంచ్ బాణోత్ లావణ్య, ఎంపిటిసీలు మన్నేపల్లి సుగుణాదేవి, భట్టు నాగరాజు, వార్డు సభ్యులు సుమారు 60మంది, మాజీసర్పంచులు, కాంగ్రెస్‌పార్టి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని నెహ్రుసెంటర్‌లో భాణాసంచా కాల్చి సంబురాలు చేశారు. .

## రెడ్యానాయక్ నామినేషన్‌కు తరలిన నాయకులు



కురవి, నవంబర్8, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి రెడ్యానాయక్ బుధవారం మరిపెడలో నామినేషన్ వేయనున్న నేపథ్యంలో కురవి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారు అన్నారు.

# కాంగ్రెస్‌తోనే ముస్లింల సంక్షేమం

తొర్రూరు,నవంబర్ 08,(ప్రభాతవార్త)

తొర్రూరు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 60 మంది ముస్లింలు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ అహ్మద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించిందన్నారు.ముస్లిం విద్యార్థిని విద్యార్థుల ఉన్నత చదువులు చదువుకోవడానికి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న సమయంలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి విద్యార్థుల చదువుల కోసం కృషి చేశారని తెలిపారు.కాంగ్రెస్ ప్రవేశపెట్టి ఆరు గ్యారంటీ స్కీంలకు యువత వివిధ వర్గాల ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందుకు వస్తునాదన్నారు.త్వరలో జరిగే ఎన్నికల్లో పాలకుర్తిలో జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్,మాజీ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి,సీనియర్ నాయకులు కాకిరాల హరిప్రసాద్ పార్టీలో చేరిన వారు యాకూబ్ పాష,మౌలానా,గుమ్ షావలీ, రహీంఖాన్, షేక్‌బాబా, సయ్యద్ అంజుమ్, సలాంపాషా,సాహెబ్,సలీం,గఫార్,అన్వర్,షేక్ బేబాని, యాదుల్, అలీమ్ ఖాన్,కలీమ్ ఖాన్,ఖాజా,ఇబ్రహీం,సైదా తదితరులు చేరారు.



# తొర్రూరు వార్త

## ఊపిరి ఉన్నంత వరకు కాంగ్రెస్‌లో ఉంటా

ఇనుగుర్తి, నవంబర్ 8, (ప్రభాతవార్త)



తనలో ఊపిరి ఉన్నంత వరకు కాంగ్రెస్‌లో ఉంటామని,డబ్బులకు అమ్ముడుపొయ్యే కుటుంబం మాదికాదని మండలంలోని పాతతండ సర్పంచ్ ఇస్లావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ....ఇందిరాగాంధీ నుండి జెన్నారెడ్డి జనార్దన్‌రెడ్డి వరకు మాకు కాంగ్రెస్ కుటుంబానికి విడదీయరాని సంబందం ఉందన్నారు. కానీ కొందరు వ్యక్తులు నేను కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు చేస్తున్న అసత్య ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు.మారోసారి ఈలాంటి తటస్థ పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్ గెలుపుకై కృషిచేస్తామన్నారు.

# ప్రజాసంక్షేమం బీజేపితోనే సాధ్యం

**ఒక్కసారి అవకాశం ఇవ్వండి ప్రజల సంక్షేమమే నా లక్ష్యం**

**-పరకాల బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.కాళీప్రసాద్ రావు**

నడికూడ,(ప్రభాతవార్త):

ప్రజాసంక్షేమం బీజేపితోనే సాధ్యమని ఒక్కసారి అవకాశం ఇస్తే ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని పరకాల బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.కాళీప్రసాద్‌రావు అన్నారు.పరకాల నియోజక వర్గం నడికూడ మండలంలోని వెంకటేశ్వర్లపల్లి,నార్లాపూర్,చర్లపల్లి,ముస్తాలపల్లి గ్రామంలో బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.కాళీప్రసాద్ ప్రచారం నిర్వహించారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి గ్రామంల్లో ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో మాట్లాడుతూ పరకాల ప్రాంత ప్రజలకు బొక్కల డాక్టర్‌గా సుపరిచిత వ్యక్తినని బీసీ బిడ్డగా ప్రజలకు సేవ చేయడానికి మీ ముందుకు వచ్చానని ప్రజలు ఆశీర్వదించా లన్నారు. గ్రామాల్లో ప్రజలు చూపిస్తున్న ఆదరణ చూస్తే బీఆర్ఎస్‌పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవం కోసం ఎంతో మంది విద్యార్థుల బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణలో కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడ్డదని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిదులతోనే అన్నారు.గ్రామాలలో పారిశుద్యం కోసం ఇచ్చిన వేహికిల్‌తో సహ గ్రామాల్లో నిర్మించిన పల్లెప్రకృతి వనం,నర్సరీలు,రైతు వేదికలు, వైకుంఠ దామాల నిర్మాణాలు కేంద్ర ప్రభుత్వ నిదులతోనే అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం స్వచ్ భారత్ కింద ప్రతీ ఇంటికీ మరుగుదొడ్ల నిర్మాణాలు చేపించడం జరిగిందన్నారు.. రైతులకు సబ్సిడితో ఎరువులు ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన ఆయుశ్మాన్ భవ కార్యక్రమాన్ని పత్తా లేకుండా చేసిండని అన్నారు.కుటుంబం బాగుపడాలంటే ఉచిత విద్య,ఉచిత వైద్యం కావాలని నరేంద్ర మోడి నాయకత్వంలో ఉచిత విద్య,వైద్యం అందిస్తామని అన్నారు.బీజేపి వస్తే పెన్షన్ రాదని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని బీజేపి అధికారంలోకి వస్తే ఇంట్లో అర్హులైన అందరికి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు కేవలం వారి కార్యకర్తలకే ఇచ్చుకున్నారని దళిత బంధు,బీసీ బంధు అందరికి అందలేదని కేవలం బీఆర్ఎస్ వారికే ఇచ్చుకుంటామని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమావేశాల్లో భహిరంగంగానే చెప్పారని విమర్శించారు.పరకాలలో ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డి రెండు సార్లు గెలిచి కాంట్రాక్టులు చేసి వేలాది కోట్లు దండుకున్నాడని మళ్ళీ మూడో సారి అవసమా అని ఆయనను ఇంటికి పంపివ్వాలని అన్నారు.అదే విదంగా కాంగ్రెస్ అభ్యర్థి ప్రకాశ్‌రెడ్డి మంచి చేస్తే నర్సంపేటలోనే గెలిచేవాడు కదా అని అక్కడి నుండి వరంగల్‌కు వెళ్ళి ఓడిపోయి తరువాత ఇక్కడికి వచ్చాడని ఆయన ఇక్కడ ఎవరికి తెలియదన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే పెనం మీద నుండి పొయ్యిల పడ్డట్టే అన్నారు.బీజేపి పార్టీ ప్రజల సంక్షేమం గూర్చి ఆలోచించే పార్టీ అని బీజేపి పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపికి ఒక్క సారి అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరంగి సంతోష్ కుమార్,గుజ్జ సత్యనారాయణ రావు,కాచం గురుప్రసాద్,రాష్ట్ర,జిల్లా నాయకులు,నియోజక వర్గ నాయకులు,బీజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేసే వారికే పట్టం కట్టాలి

తొర్రూరు,నవంబర్ 08,(ప్రభాతవార్త)



ప్రజా సేవ చేసే వారినే పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలిపించాలని భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు ప్రతికరం లక్ష్మీనరసింహరాజు తెలిపారు.బుధవారం డివిజన్ కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ధన ప్రవాహం పెరిగిందని,డబ్బులు ఉన్న వారు మాత్రమే పోటీ చేయాలనే సంస్కృతి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు.నీతి నిజాయితిగా పని చేసి ఎమ్మెల్యే అభ్యర్థులుగా గెలిపించాలని కోరారు.పార్టీ ఆదేశం మేరకు తాను పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నానని,నేడు నామినేషన్ పాలకుర్తిలో వేయ్యనున్నట్లు తెలిపారు.తన అభ్యర్థిత్వానికి మద్దతు పలికి పాలకుర్తి ప్రజలు గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు సందీప్, వంశీ, రాజు, నరేష్, శ్రీకాంత్, రోహిత్, విజయ్, లక్ష్మణ్,సంతోష్,సిద్దార్థ,ధనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరిదాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నడికూడ,(ప్రభాతవార్త):

నడికూడ మండలంలోని రామక్రిష్ణాపూర్ గ్రామంలో బుదవారం ఐకెపి ఆధ్వర్యంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఏపిఎమ్ రమాదేవి సెంటర్‌ను ప్రారంభించారు.మొదటి రకం దాన్యానికి క్వి.రూ.2203,రెండవ రకానికి క్వి.రూ.2183 చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేసి నేరుగా రైతుల ఖాతాలో వేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ జ్యోతి,సిసి రాజు,వీవో మహేశ్వరి,నిర్వాహకులు పెండ్లి భారతి,శోభారాణి,హరిత,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి ఇంటింటి ప్రచారం

నడికూడ,(ప్రభాతవార్త):

ఎన్నికల ప్రచారంలో భాగంగా పరకాల నియోజక వర్గం బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి నడికూడ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.పరకాల అభివృద్ధి ప్రధాత చల్లా ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.చల్లా జ్యోతి వెంట స్థానిక, మండల ప్రజాప్రతినిదులు,మహిళలు,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

చిట్యాల, నవంబర్ 8, (ప్రభాతవార్త)

ప్రశాంత వాతావరణంలో అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ప్రజలు సహకరించాలని, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని భూపాలపల్లి డిఎస్పీ అద్దూరి రాములు పిలుపునిచ్చారు. ఈమేరకు చిట్యాల పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని అందుకుతండా గ్రామంలో కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. గ్రామాన్ని కలియతిరిగి ఇల్లు ఇల్లు సోదా చేశారు. రిజిస్ట్రేషన్, అనుమతి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గ్రామస్థులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డిఎస్పీ రాములు మాట్లాడారు. నిషేధిత గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా సేవించి అనారోగ్యం భారిన పడి కుటుంబ సభ్యులకు దూరం కావద్దని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సన్మార్గంలో పయనిస్తూ గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐ వేణుచందర్, ఎస్ఐలు రమేష్, శ్రీకాంత్, మాధవ్, సాంభమూర్తి, సుధాకర్, శ్రీధర్, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపిటీసిలు లేక.. అధికారులు రాక..





### గూడూరు మండల సభ వాయిదా

గూడూరు, నవంబర్ 8, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరగాల్సిన మండల సర్వసభ్యసమావేశంలో కోరం లేక సమావేశం వాయిదా పడింది. ముందుగా ప్రకటించిన విధంగా బుధవారం సమావేశ ప్రారంభ సమయానికి ఒక ఎంపిటిసి సభ్యుడు మాత్రమే హాజరు కాగా కోరం లేకపోవడంతో సమావేశం ప్రారంభం కాకముందే వాయిదా పడింది. పంచాయతిరాజ్ చట్టం ప్రకారం ప్రతి మూడు మాసాల లోపు సర్వసభ్య సమావేశం నిర్వహించాలనే నిబంధనల నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ బుధవారం మండల సభ నిర్వహించేందుకు అధికారులు నిర్ణయించి ఎజెండాలు జారీ చేసారు. కాగా బుధవారం మండల సభ ప్రారంభించే సమయానికి ఎంపిపి సుజాత, గూడూరు 1 ఎంపిటిసి సభ్యుడు కత్తి స్వామిలతో పాటు గాజులగట్టు, మట్టెవాడ సర్పంచ్‌లతో సహా ముగ్గురు సర్పంచ్‌లు మాత్రమే హాజరయ్యారు. సమావేశ నిర్వహణకు కోరం నిబంధనల ప్రకారం కనీసం ఆరుగురు ఎంపిటిసి సభ్యులు హాజరు కావాల్సి ఉండగా ఎంపిపితో పాటు ఇద్దరు మాత్రమే అందుబాటులో ఉండడంతో సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ఎంపిపి సుజాతమోతీలాల్ ప్రకటించారు. ఎన్నికల విధుల నేపథ్యంలో వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు కూడా ఎక్కువగా హాజరు కాలేదు. ఎంపిడిఓ రోజారాణితో పాటు ఇద్దరు వైద్యాధికారులు రాంబాబు, యమున, ఏపిఎం రవీందర్‌లతో పాటు కొద్దిమంది మాత్రమే అధికారులు హాజరయ్యారు.




## బిఆర్ఎస్ సర్పంచ్ కాంగ్రెస్‌లోకి మురళీనాయక్ సమక్షంలో చేరిక



గూడూరు, నవంబర్ 8, ప్రభాతవార్త

రెండు రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీని వీడిన మండలంలోని తేజావత్‌రాంసింగ్‌తండా సర్పంచ్ బోడ మంగీలాల్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు కాంగ్రెస్‌పార్టీ మానుకోట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ బుధవారం ఆ గ్రామానికి వెళ్లి మంగీలాల్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మురళీనాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారన్నారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని, అధికారం చేపట్టిన వెంటనే ముందుగా ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. స్థానికుడనైన తనకు నియోజకవర్గ ప్రజలతో గత కొన్ని సంవత్సరాలుగా సత్సంబంధాలున్నాయని, రాజకీయ నేపథ్యంగల తమ కుటుంబం ఎప్పటి నుండో ప్రజాసేవలో ఉందని అన్నారు. గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. బిఆర్ఎస్‌కు చెందిన సర్పంచ్ మంగీలాల్‌తో పాటు నలుగురు వార్డు సభ్యులు, పెద్ద సంఖ్యలో తండావాసులు కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు మురళీనాయక్ ప్రకటించారు. కాంగ్రెస్‌పార్టీ ఎల్లవేళల వారికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు ప్రదీప్‌రెడ్డి, చిట్టె వెంకటేశ్వర్లు, వాంకుడోతు కొమ్మాలు, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి హెచ్చు శివకృష్ణ, గుండెంగ సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'డ్రోన్' యంత్రం.. రైతు నేస్తం..



### పురుగుమందు పిచికారి

గూడూరు, నవంబర్ 8, ప్రభాతవార్త

కూలీల కొరతతో ఇబ్బంది లేదు...పొలానికి పాయలు తీసే కష్టంలేదు...గంటల కొద్ది సమయం వెచ్చించే అవసరం లేదు..వీటన్నింటిని అధిగమించేందుకు రైతులుకు నేస్తంగా ముందుకొచ్చింది 'డ్రోన్ టెక్నాలాజీ'. ఇప్పటికే పలు అవసరాలకు డ్రోన్ టెక్నాలాజీని ఉపయోగిస్తున్న విషయం అందరికి తెలిసిందే. వ్యవసాయసాగులో తమ పంటలకు పురుగుల మందు పిచికారి చేసేందుకు కూడా డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించే విధానాన్ని నాలుగైదు సంవత్సరాల క్రితమే కనుగొని కొన్ని చోట్ల దానిని అమలు చేస్తునే ఉన్నారు. రైతు నేస్తంగా కూడా మారిన డ్రోన్ యంత్రం వల్ల రైతుకు పలు లాభాలు చేకూరుతున్నాయని చెప్పుకుంటున్నారు. డ్రోన్ ను ఉపయోగించి పురుగులమందు పిచికారి చేసే ప్రక్రియ గూడూరు మండలంలో కూడా కనిపించింది. బొద్దుగొండ గ్రామ శివారులోని రైతులు కొందరు డ్రోన్ సాయంతో పురుగుమందు పిచికారి చేయడం పలువురిని ఆకర్షించింది. ప్రతి పంటలో చీడపీడల నివారణకు రసాయన ఎరువుల వాడకం నిత్యకృత్యంగా మారిన ఈ రోజుల్లో పురుగులమందు పిచికారి చేయడంలో రైతులు పడుతున్న అవస్థలు ఇంతాఅంతాకాదు. ఒకోసారి ఈ పురుగులమందు పిచికారి రైతుల ప్రాణాలమీదికి తెచ్చిన సందర్భాలు కూడా లేకపోలేదు. అయితే ఇందులో డ్రోన్ టెక్నాలాజీ వచ్చిన తర్వాత రైతులు స్వయంగా కానీ కూలీలను ఉపయోగించి కానీ పురగులమందు పిచికారి చేసే పని లేకుండా పోయే అవకాశం వచ్చింది. డ్రోన్ సాయంతో తక్కువ సమయంలో ఎక్కువ ఏరియాలో పంటలకు పురుగులమందు పిచికారి చేసే పరిస్థితి కలుగుతుంది. పురుగుమందు పిచికారికి డ్రోన్లను కిరాయిలకు ఇస్తుండగా కొందరు రైతులు వాటి సాయం తీసుకుంటున్నారు. ఎకరాన రూ.600లు వెచ్చిస్తే తక్కువ సమయంలో పురుగులమందు పిచికారి అయిపోతుంది. ఏజెన్సీ ప్రాంతంలో ఈ డ్రోన్ వాడకం పట్ల ఎక్కువశాతం మంది రైతులు ఇంకా తమ ఆసక్తిని చూపకపోయినప్పటికీ పురుగుమందు పిచికారికి డ్రోన్ టెక్నాలాజీ ఉపయోగం ప్రత్యేకతను సంతరించుకంది.

## మున్నూరు కాపులకు ప్రభుత్వం పెద్దపీట

కేసముద్రం, నవంబర్ 8, ప్రభాతవార్త

రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం మున్నూరు కాపులకు పెద్ద పీట వేస్తున్నదని రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర మున్నూరుకాపు సంఘం గౌరవాధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. పట్టణంలోని అమీనాపురం ప్రాంతంలోని ఎంకె కన్వన్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన మున్నూరు కాపుల ఆత్మీయసమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ మున్నూరు కాపులకు తగిన ప్రాధాన్యతనిస్తున్నదని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో 10 అసెంబ్లీ స్థానాల్లో మున్నూరుకాపు అభ్యర్థులకు టికెట్లు ఇచ్చిందన్నారు. ఇప్పటికే ఇద్దరికి రాజ్యసభ సభ్యులుగా అవకాశమిచ్చిందన్నారు. ఇలా అనేకమంది రాజకీయంగా ఎదగడానికి మున్నూరు కాపులకు సిఎం కెసిఆర్ అవకాశమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న మున్నూరుకాపులకు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ సౌకర్యం కల్పిస్తున్నదన్నారు. రాష్ట్రంలో అత్యంత విలువైన భూములు ఉన్న కోకాపేటలో సంక్షేమభవన్‌కు స్థలం కేటాయించడం విశేషమన్నారు. పలు జిల్లాల్లో కూడా సంక్షేమ భవనాల నిర్మాణాలకు స్థలం కేటాయించిందన్నారు. మున్నూరుకాపుల సంక్షేమానికి అండగా నిలుస్తున్న బిఆర్ఎస్ పార్టీని మున్నూరుకాపులు ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలన్నారు. మానుకోట సిట్టింగ్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను గెలిపించుకోవాలన్నారు. మున్నూరుకాపు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చంద గోపి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు, మున్నూరుకాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కార్పెంటర్ కళా నైపుణ్యం..!



### పలువురి మన్ననలు

### పనిముట్ల కోసం వినతి

గంగారం, నవంబర్ 8, ప్రభాతవార్త

ఏజెన్సీ అటవీ ప్రాంతంలో తన వృత్తిలో భాగంగా ఓ కార్పెంటర్ తన కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నాడు. పట్టణ ప్రాంతాల్లో చేసే ప్రయోగాలకు ధీటుగా ఫర్నీచర్ తయారీలో తన పని తనాన్ని చూపుతున్నాడు. అత్యాధునిక పనిముట్లు అందుబాటులో లేకున్నా తన వద్ద ఉన్న పనిముట్ల సాయంతోనే తన నైపుణ్యానికి ఎప్పటికప్పుడు మెరుగుపెడుతూ అద్భుతాలు సృష్టిస్తున్నాడు. అందుకు పలువురి మన్ననలు కూడా అందుకుంటున్నాడు. అయితే అత్యాధునిక పనిముట్లు కొనలేని ఆర్థికస్థితికి దూరంగా ఉన్న నిరుపేద కార్పెంటర్ ప్రభుత్వం తనకు చేయూతనిస్తే తన వృత్తిలో మరిన్ని అద్భుతాలు చేసి చూపిస్తానంటున్నాడు. మండంలోని కాటినాగారం గ్రామానికి చెందిన కార్పెంటర్ (వడ్రంగి) కాసుల కృష్ణమాచారి గత కొన్ని సంవత్సరాలుగా తన వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నాడు. ఎమ్మెల్యేలు, మంత్రులు, జిల్లా ఉన్నతాధికారుల ప్రశంసలు కూడా పొందాడు. కుటుంబ పోషణకు తన వృత్తి పనుల ద్వారా ఉపాధి పొందుతున్న కృష్ణమాచారి వినియోగదారులకు కలప సామాగ్రి అవసరాలను పూర్తి చేస్తూనే ఫర్నిచర్ తయారీలో దిట్టగా తయారయ్యాడు. అందుబాటులో ఉన్న పనిముట్ల సాయంతోనే అద్భుతమైన డిజైన్లతో సామాగ్రి తయారు చేస్తున్నాడు. ఇటీవల కొద్దిరోజుల క్రితం సత్యనారాయణస్వామి వ్రత పీఠాన్ని పెట్టెలో తీసుకొని వెళ్లే విధంగా తయారు చేసి తన ప్రతిభను చాటుకున్నాడు. రాష్ట్ర మంత్రి కెటిఆర్ ప్రశంసలు కూడా అందుకున్నాడు. తాజాగా మరో ప్రయోగానికి ప్రాణం పోసాడు. ఎడ్లబండి రూపంలో నలుగురు కూర్చొని టి తాగడానికి నాలుగు మడత కుర్చీలతో టీపాయ్‌ని రూపొందించాడు. ఈ పనిముట్టు ఈ ప్రాంతవాసులను విశేషంగా ఆకర్షిస్తున్నది. ఇలా కలప వస్తువుల తయారీలో తన వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్న కృష్ణమాచారిని 'ప్రభాతవార్త' పలకరించగా తన వృత్తి ద్వారా తనకు లభిస్తున్న గుర్తింపుపై ఆనందం వ్యక్తం చేసాడు. అయితే నిరుపేద కుటుంబానికి చెందిన తాను తన నైపుణ్యంతో పలు రకాల డిజైన్లతో వస్తువులు తయారు చేసేందుకు అవసరమైన అధునాతన పనిముట్లు లేక నిరుత్సాహానికి గురవుతున్నానన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో తనకు సాయం చేస్తే కలప వస్తువుల తయారీలో మరిన్ని అద్భుతాలు చేస్తానన్నారు. పాలకులు ఇలాంటి వారిని ప్రోత్సహిస్తే పోయేదేముంది పేదరికం తప్ప..

# సాగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే సంక్షేమ సర్ 'కారు' కావాలి

## -భూపాలపల్లి ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణా రెడ్డి

మొగుళ్లపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త



సాగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే సంక్షేమ సర్'కారు' రావాలని, ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని భూపాలప్లి ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని పిడిసిల్ల, ఎల్లారెడ్డిపల్లి, గుండ్లకర్తి, కాసులపాడు గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలనుద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల మౌళిక వసతులకు వారి యొక్క జీవన ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని, చేసిన పనులను చూపిస్తూ ఓట్టు అడుగుతున్ననన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు జండా, ఏజెండా లేని అధికార పార్టీని దూషించడమే పనిగా ఎన్నికల ప్రచారం కొనసాగి స్తున్నారు తప్ప వారు అధికారంలోకి వస్తే చేసే పనులేంటో తెలుపలేని దుస్థితిలో ఉన్నారన్నారు. ఎన్నికలు రాగానే ప్రతిపక్ష పార్టీలు ఓటు వేయాలని ప్రజల ముందుకు వస్తున్న తరుణంలో ప్రజలు ఆయా పార్టీలను ప్రశ్నించాలన్నారు. విపత్కర సమయాలాలో కంటికి కూడా కనిపించని నాయకులు, భూమి ఆకశాన్ని కలిపే మాటలు మాట్లాడుతున్న తరుణం పట్ల ఒక్కసారి ప్రజలు ఆలోచించాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించిన నాటి నుంచి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మరో అవకాశం కల్పించి మీముందుకు పంపించారని భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల దీవెనలతో మూడోసారి రాష్ట్రంలో కేసిఆర్, భూపాలపల్లిలో ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అవకాశవాద రాజకీయాలు చేయలేదన్నారు. గతంలో పాలించిన పార్టీలు రైతులను రాజు చేస్తాం రైతుల జీవన ప్రమాణాలు పెంచుతామని మాటల్లో చెప్పడం తప్ప ఆచరణకు తీసుకురాలేని దుస్థితి అని అన్నారు. కేసిఆర్ గడిచిన పదేళ్లలో రైతులకు రైతుబంధు, రైతుభీమా నాణ్యమైన 24గంటల విద్యుత్తు సకాలంలో ఎరువులు అందించి రైతుకు వ్యవసాయం ఒక పండుగలా మాచ్చి రైతులు రాజు చేశారన్నారు. గంతలో రైతు మరణిస్తే సానుభూతి ప్రకటించి వెళ్లే పరిస్థితి నుంచి ఒక్క గుంట భూమి ఉన్నా కూడా ఎటువంటి కారణం చేత మరణించిన పెద్దదిక్కుల ఐదు లక్షల ప్రమాద భీమా అందించి మరణించిన రైతు కుటుంబానికి అండగా నిలిచిన ఏకైక సిఎం కేసిఆర్ అని కొనియాడారు. ఒక్కసారి ఓటు వేస్తే 5ఏళ్లు సేవకులుగా పనిచేసే అవకాశం కలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపిపి యార సుజాత- సంజీవరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ సంపెల్లి నర్సింగరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సి-విజిల్ యాప్‌పై రాజకీయ పార్టీలు అవగాహన కల్పించాలి

మొదటి పేజి తరువాయి :



చేయాలని తెలిపారు. ఓటర్‌లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి-విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని, ఈఅంశాన్ని గ్రామస్థాయి వరకు అందరికీ తెలియ జేయాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జిపిఎస్ ఆన్‌లో ఉంచా లని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో, విద్వేష పూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్య ర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వ హించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘ నలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి-విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రజలు సి-విజిల్ యాప్‌ను తమ ఫోన్‌లలో ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని తమ చుట్టు పక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘ టనలకు అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని, 24గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నంబర్‌లను గోప్యంగా ఉంచ నున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ప్రచార సంబంధిత సభలు, ర్యాలీలు, సమా వేశాలు, వాహనాలు అనుమతి తీసుకో వాల న్నారు. నామినేషన్ ధాఖలు చేయు అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలని తెలిపారు. ఒక్కో అభ్యర్థికి 4సెట్ల నామి నేషన్‌లు దాఖలు చేయడచ్చని తెలిపారు. ఈసమావేశంలో భూపాలపల్లి ఆర్‌డిఓ రమాదేవి, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

మహబూబాబాద్, నవంబర్8, ప్రభాతవార్త



పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పినకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తక్షన చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సమస్య ఉండకూడదని, పోలింగ్ కేంద్రంలో 2లైట్స్, వెబ్‌కాస్టింగ్, సిసికెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వారంలోగా జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కింద చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఎంపిడివోలు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించాలని వసతుల కల్పనపై నివేదిక ఇవ్వాలన్నారు. గొల్లచెర్లలో చేపట్టిన ర్యాంపు నిర్మాణాలు వీల్‌చైర్‌కు అనుకూలంగా లేవని, ప్రతి పోలింగ్ కేంద్రాల్లోని ర్యాంపులను వీల్‌చైర్‌కు అనుకూలంగా ఏర్పాటు చేయాలన్నారు. గూడూరు, బయ్యారం ఎజెన్సీ మండలాల్లో వసతి గృహాలను వినియోగించుకోవాలని పోలింగ్ కేంద్రాల నుండి వసతిగృహాల వరకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పోలింగ్ కేంద్రాలలోని పాఠశాలల్లో తప్పనిసరిగా ప్రహరి నిర్మాణం చేపట్టాలని మిగిలిన వాటిలో బారికేడింగ్ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా అధికారులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రిని కలిసిన ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



భారతప్రధాని నరేంద్రమోడి హైదరాబాద్ బీసీ గర్జన సభకు వచ్చిన సందర్భంగా ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ కలవడం జరిగింది. ప్రధానమంత్రిని కలిసి కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న ఆరె కుల బీసీ సమస్య గురించి వివరించారు. దీనికి ప్రధానమంత్రి స్పందిస్తూ త్వరలో ఆరె కులాన్ని ఓబీసీ జాబితాలో కలిపే ప్రక్రియ పూర్తి చేసి శుభవార్త అందిస్తామని హామి ఇచ్చారు.

# వలస పక్షులకు ఓటేయెద్దు

మొదటి పేజి తరువాయి :



అభివృద్ధిలో ప్రధమస్థానంలో ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జిల్లా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డిఎస్ రవిచంద్ర, మండలపార్టీ అధ్యక్షుడు ఆర్.సత్యనారాయణరెడ్డి, నియోజకవర్గంలోని ఆరు మండలాల జెడ్పిటిసిలు, ఎంపిపిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న నామినేషన్‌ల పర్వం

మరిపెడ, నవంబర్8, ప్రభాతవార్త



మండలంకేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే పదవులకు నామినేషన్‌లు జోరుగా కొనసాగాయి. మొదటగా చిన్నగూడూరు మండలం మంచతండాకు చెందిన రెడ్యానాయక్ బిఆర్ఎస్ పార్టీ నుండి నామినేషన్ వేయగా, నర్సింహులపేట మండలం గ్యామతండాకు చెందిన భూక్య సంగీత బిజెపి పార్టీ నుండి నామినేషన్ వేశారు. మరిపెడ మండలం అనెపురం గ్రామానికి చెందిన భూక్య గోపికృష్ణ స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం జిల్లా కామాపెల్లి మండలం లాల్యతండాకు చెందిన అజ్మీర రత్న స్వతంత్ర్య అభ్యర్థిగా, మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన వాంకుడోతు రవికుమార్ తెలంగాణ జాగిరి పార్టీ నుండి నామినేషన్‌లను స్థానిక ఎన్నికల అధికారి నర్సింహరావుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇప్పటి వరకు 8నామినేషన్‌లు అందినట్లు నర్సింహరావు తెలిపారు. ఆయన వెంట సహాయ ఎన్నికల అధికారి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో వానా కాలం 2023-24 సంవత్స రానికి సంబంధజంచి కొను గోలు కేంద్రాల సిబ్బందికి శిక్షణ తరగతులను బుధవారం నిర్వహించారు. ఇందుకు సంబంధించిన 168కొనుగోలు కేంద్రాలకు సిబ్బంది హజర య్యారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా వరి ధాన్యం కొనుగోలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెంటర్ నిర్వహించి కొనుగోలు కేంద్రాలలో తగిన సౌకర్యాలు కల్పించాలని తెలియ జేశారు. ఈసమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.